నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 09, ఫిబ్రవరి 2026 16 పేజీలు






# నేటితో ప్రచారానికి.. తెర

పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 405 వార్డులు
సూర్యాపేట జిల్లాలో 2,500 మందితో పోలీస్ బందోబస్తు
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా
స్థానికేతరులు, ఓటర్లు కాని వారు ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఉండొద్దు
ప్రత్యేక బృందాలతో పటిష్ట నిఘా
నల్లగొండలో ప్రచారం నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



## వలస ఓటర్లను రప్పించే పనిలో అభ్యర్థులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారానికి నేటి సాయంత్రం 5 గంటలకు తెరపడనుంది. ఈనెల 3న నామినేషన్ల ఉపసంహరణ జరిగినప్పటి నుంచి ప్రచారం హోరెత్తించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 17 మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో నేటి సాయంత్రానికి మైకులు మూగబోతాయి. వారం రోజులు గా మైకులతో మారుమోగిన వీధులు నిశ్శబ్ద వాతావరణం సంతరించుకుంటాయి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, బిజెపి, వామపక్షాల అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం నిర్వహించగా అగ్ర నాయకులు కూడా ప్రచారంలో పాల్గొని ఆయా పార్టీల అభ్యర్థులకు మద్దతు తెలపాలని ఓటర్లను కోరారు. ఆదివారం కోదాడ లో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామ్ చందర్రావు ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు.

అదేవిధంగా ఆయా మున్సిపాలిటీల పరిధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీల అధ్యక్షులు, ప్రధాన నాయకులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఇక నేటితో ప్రచార పర్వం ముగుస్తుండడంతో పోలింగ్ పై దృష్టి పెట్టనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1617 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న సంగతి తెలిసిందే. ఒక్కొక్క కౌన్సిలర్ రెండు మూడు

2 లో..







## ఖర్చు ఎంతైనా సరే.. కౌన్సిల్ కుర్చీలే లక్ష్యం!

లోపల లెక్కలు.. బయట లొల్లి!
రిజర్వేషన్లతో తలకిందులైన రాజకీయ గణితం
చైర్మన్ కుర్చీ కోసం రహస్య ఒప్పందాలు
పట్టణ గల్లీల్లో పల్లె రాజకీయాలు
నేటితో ముగియనున్న ప్రచారం..
ఎల్లుండే ఓటర్ల తీర్పు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరడంతో పట్టణ రాజకీయాలు తారస్థాయికి చేరాయి. ఖర్చు ఎంతైనా సరే గెలుపే లక్ష్యం అన్న నినాదంతో అభ్యర్థులు ప్రచారాన్ని ఉద్ధృతం చేశారు. ప్రచార వ్యయం కోట్లను తాకుతున్నా వెనకడుగు వేయకుండా ప్రధాన పార్టీల అభ్యర్థులు చివరి రోజు వరకు బలప్రదర్శనకు సిద్ధమయ్యారు.ప్రధాన పార్టీలన్నీ విజయమే ధ్యేయంగా లోతైన వ్యూహాలు అమలు చేస్తున్నాయి. ఒకవైపు అభ్యర్థుల

2 లో..

## 48 గంటల ముందు ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదు

జిల్లా కలెక్టర్. జిల్లా ఎన్నికల అధికారి. బి. చంద్రశేఖర్



నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఫిబ్రవరి 8

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు ముగిసే సమయానికి నిర్దేశించిన 48 గంటల ముందునుండి ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ రాజకీయ పార్టీలు, మున్సిపల్ ఎన్నికలలో పోటీలో ఉండే అభ్యర్థులకు సూచించారు. ఈ మేరకు ఆయన ఉత్తర్వులు జారీ చేస్తూ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఈనెల 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి ఎలాంటి ఎన్నికల ప్రచారం చేయకూడదని చెప్పారు. ప్రత్యేకించి ఎన్నికలకు సంబంధించి పోటీలో ఉన్నవారు, రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు,సమావేశాలు, ఊరేగింపుల వంటివి నిర్వహించరాదని తెలిపారు. అంతేకాక వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎన్నికల ప్రచార

2 లో..

# నేటితో ప్రచారానికి తెర

### మొదటి పేజీ తరువాయి..

పర్యాయాలు ప్రచారాలు తమ తమ వార్డుల్లో నిర్వహించారు. ఇక నేటి నుండి ఓటర్లకు తాయిలాలు పంపిణీ చేసే కార్యక్రమాల్లో నిమగ్నం కానున్నారు. డబ్బుల పంపిణీ తో పాటు మద్యం, గిఫ్టు, మహిళలకు చీరలు అందజేయనున్నారు. ఒక్కొక్క వార్డ్ కౌన్సిలర్ లక్షల్లో ఖర్చు పెట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధంలోకి దిగిన తర్వాత వెనుకకు రాకూడదు అన్నట్లుగా ఎన్నికల బరిలోకి దిగిన తర్వాత ఖర్చుకు వెనకాడకూడదని ఉద్దేశంతో గెలుపే లక్ష్యంగా మంచినీళ్ల ప్రాయంగా పైసలు వివిధ పార్టీల అభ్యర్థులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్లో ఎక్కువ శాతం మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉన్న ఓటర్లలో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 1,49,923 పురుషులు,1,59,098 మంది మహిళా ఓటర్లు, 70 మంది ఇతరులు ఉన్నారు. సూర్యాపేట జిల్లా 1,08,739 మంది పురుషులు, 1,17,812 మంది మహిళా ఓటర్లు 35 మంది ఇతరులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 64,926 మంది పురుషులు, 67,767 మంది మహిళా ఓటర్లు 18 మంది ఇతరులు ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో 405 వార్డులో ఉండగా 202 వార్డుల్లో మహిళలు పోటీ చేస్తున్నారు. అంతేకాకుండా జనరల్ స్థానాల్లో పలుచోట్ల మహిళలు పోటీలో ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 162 వార్డులో ఉండగా 81 వార్డుల్లో మహిళలు పోటీ చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 141 వార్డులో ఉండగా 69 మంది మహిళలు పోటీలో నిలిచారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 102 వార్డులో ఉండగా 52 మంది మహిళలు పోటీలో నిలిచారు. నేటితో ప్రచారము ముగించనున్నారు. ఇది ఇలా ఉండగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సాంకేతికతను ఉపయోగిస్తుంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ అమలు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో నిరంతరము పర్యవేక్షించేందుకు వెబ్ కాస్టింగ్ ఉపయోగపడుతుంది. రాష్ట్రస్థాయిలో ఒకే ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించి జిల్లాలోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించారు. సూర్యాపేట జిల్లాలో 372 పోలింగ్ కేంద్రాలు ఉండగా 81 కేంద్రాలను సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. సదరు కేంద్రాల వద్ద నిరంతర నిఘా ఉంచడంతోపాటు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అదనపు బలగాలను రంగంలోకి దింపారు. కాగా పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో వివిధ పార్టీల అభ్యర్థులు వలస ఓటర్ల పై ఫోకస్ పెట్టారు. ఎక్కడ ఉన్నా పోలింగ్ రోజు వారిని రప్పించేందుకు కార్యాచరణ రూపొందించుకున్నారు. అభ్యర్థుల తరఫున ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి వలస ఓటర్లను రప్పించే పనిలో నిమగ్నమయ్యారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలపరంగా ఇతర ప్రాంతాల్లో ఎంతోమంది ఉంటున్నారు. వారందరి వివరాలను సేకరించి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అభ్యర్థుల తరఫున ప్రత్యేక బృందాలు వలస ఓటర్ల మొబైల్ నెంబర్స్ సేకరించి సంప్రదిస్తున్నారు. రాను పోను చార్జీలు కూడా ఇచ్చేందుకు అభ్యర్థులు వెనకాడడం లేదు. దీంతో ఓటర్లు ఓటు వేసేందుకు ఆయా ప్రాంతాల నుంచి ఓటు ఉన్న మున్సిపాలిటీ కేంద్రాలకు వచ్చేందుకు సమయతమవుతున్నారు. నల్లగొండ జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్ పరిధిలోని 162 వార్డులకు 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 20!! రిజర్వుతో కలుపుకొని 270 మంది కౌంటింగ్ స్టాఫ్ 540 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు మొత్తం 810 మంది సిబ్బందికి సంబంధించిన ర్యాండమైజేషన్ కూడా నిర్వహించారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో 56 కౌంటింగ్ టేబుల్స్, 16 ఆర్ ఓ టేబుల్స్ మొత్తం 72 టేబుల్స్ ను ఏర్పాటు చేయనున్నారు. నందికొండ మున్సిపాలిటీకి సంబంధించి 12 ఓట్ల లెక్కింపు టేబుల్స్ నాలుగు ఆర్వో టేబుల్స్, చండూరు మున్సిపాలిటీకి సంబంధించి పది కౌంటింగ్ టేబుల్స్ నాలుగు ఆర్వో టేబుల్స్, చిట్యాల మున్సిపాలిటీలో 12 కౌంటింగ్ టేబుల్స్, నాలుగు ఆర్వో టేబుల్స్, దేవరకొండ మున్సిపాలిటీలో 20 కౌంటింగ్ టేబుల్స్ ఏడు ఆర్ఓ టేబుల్స్, హాలియా మున్సిపాలిటీలో 12 కౌంటింగ్ టేబుల్స్ నాలుగు ఆర్వో టేబుల్స్, మిర్యాలగూడ మున్సిపాలిటీలో 49 కౌంటింగ్ టేబుల్స్ 16 ఆర్ ఓ టేబుల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఎన్నికల పరిశీలకులు రమేష్ లు ఓట్ల లెక్కింపు కు సంబంధించి ఏర్పాట్లు పర్యవేక్షి స్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీల పరిధిలో ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. 125 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. నేటి సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగుస్తుందన్నారు. ప్రచార సమయం ముగిశాక ఎవరు ప్రచారం చేసిన చర్యలు తీసుకుంటారు. స్థానికేతర్లు ఓటర్లు కాని వారు ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఉండకూడదు. ఎన్నికల నియమాలకు లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఎస్పీ సూచించారు. ఉచితాలు బహుమతులు డబ్బు మద్యం తో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దన్నారు. ప్రత్యేక బృందాలతో పటిష్ట నిఘా ఉంచారు. ఇద్దరు అదనపు ఎస్పీలు, నలుగురు డిఎస్పీలు, 12 మంది ఇన్స్పెక్టర్లు, 50 మంది ఎస్ఐలు, 265 మంది ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, 760 మంది కానిస్టేబుల్స్, 152 మంది హోంగార్డ్స్, 90 మంది మహిళా సిబ్బంది తోపాటు స్పెషల్ పార్టీ టీమ్స్, బాంబు స్క్వాడ్ టీమ్స్ బందోబస్తులో ఉంటారు.

అంతేకాకుండా స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఐదు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఐదు, ప్రతి మున్సిపాలిటీకి మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ ల చొప్పున 15 ఫ్లైయింగ్ స్క్వాడ్ లు విధులను నిర్వహించనున్నారు. ఒక్కొక్క మున్సిపాలిటీకి రెండు చొప్పున స్టాటస్టికల్ సర్వే లైన్స్ టీమ్స్ ఉంటాయి. ఒక్కొక్క మున్సిపాలిటీకి ఒక మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం ఉంటుంది. పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని తరలించేందుకు ఎన్నికల సిబ్బంది అధికారులతో పాటు రోడ్డు మొబైల్ సిబ్బంది భద్రతగా ఉంటుంది. సూర్యాపేట జిల్లాలో 31 కేసుల్లో 450 మందిని ముందస్తుగా గుర్తించి బైండోవర్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేశామన్నారు. లైసెన్స్ కలిగిన 71 ఆయుధాలను బతకాలికంగా స్వాధీనం చేసుకున్నారు. 47 కేసుల్లో రూ. 2.80 లక్షల విలువైన 496 లీటర్ల మద్యం సీజ్ చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని జిల్లా పోలీసు కార్యాలయంలో సెంట్రల్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి అనుసంధానం చేసి నిత్యం పర్యవేక్షణ చేస్తారు. ఎన్నికల ప్రక్రియ అంతా సీసీ కెమెరాలు నిఘాలో ఉంటుంది. నేడు ప్రచారం ముగిసిన అనంతరం ఈ నెల 10న ఎన్నికల సిబ్బంది మెటీరియల్ తో పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారు. ఈనెల 11న పోలింగ్ నిర్వహిస్తారు. అధికార యంత్రాంగం అంతా ఎన్నికల ఏర్పాట్ల లో నిమగ్నమైంది.

నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా ఎస్పీలు పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. కలెక్టర్లు, ఎస్పీలు ఎన్నికల ఏర్పాట్లను నిరంతరము పర్యవేక్షి స్తున్నారు. ఈనెల 10, 11 రెండు రోజులు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వినియోగించుకుంటున్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ భవనాలన్నింటికీ స్థానిక సెలవు దినంగా ప్రకటించినట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 11న నల్లగొండ కార్పొరేషన్ తోపాటు మిర్యాలగూడ, హాలియా, నందికొండ, చండూరు, దేవరకొండ, చిట్యాల మున్సిపాలిటీలకు పోలింగ్ నిర్వహణకు ఉపయోగించుకుంటున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు విద్యాసంస్థలకు ఇతర భవనాలకు పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున రెండు రోజులు స్థానిక సెలవుదినంగా ప్రకటించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపులో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలో నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జంక్షన్ బాలికల పాఠశాలకు ఈనెల 11 నుంచి 13 వరకు స్థానిక సెలవుదినంగా ప్రకటిస్తూ నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా చండూరు, దేవరకొండ, చిట్యాల మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు కూడా అదే పాఠశాలలో నిర్వహించనున్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని పలు వార్డుల్లో ఆదివారం నిర్వహించారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రోడ్ షో నిర్వహించారు. నల్లగొండను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కార్పొరేషన్ గా ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరు చేయించి నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానన్నారు. నేడు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లాలో పర్యటించనున్నారు.

# ఖర్చు ఎంతైనా సరే.. కౌన్సిల్ కుర్చీలే లక్ష్యం!

### మొదటి పేజీ తరువాయి..

విజయానికి బహిరంగంగా మద్దతు ప్రకటిస్తూనే.. మరోవైపు లోపల పొత్తులు.. బయట కత్తులు అన్నట్టుగా అంతర్గత ఒప్పందాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా ఎన్నికల అనంతరం చైర్మన్ పదవులే లక్ష ్యంగా పలు పార్టీల నేతల మధ్య రహస్య చర్చలు జరుగుతున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ. ఈసారి రిజర్వేషన్లు పలువురు ఆశావాహులకు రాజకీయంగా ఎదురుదెబ్బగా మారాయి. తమకు అనుకూలంగా లేని వార్డుల్లో పోటీ చేయలేక, కొందరు నేతలు ఇతర వార్డుల నుంచి బరిలోకి దిగారు. దీంతో ఆయా వార్డుల్లో స్థానిక నేతల మధ్య అసంతృప్తి, బహిరంగ అసహనం బయటపడుతోంది. కొన్ని చోట్ల రెబెల్ అభ్యర్థులు రంగంలోకి దిగడంతో ప్రధాన పార్టీల లెక్కలు గందరగోళంగా మారాయి. పట్టణ ఎన్నికలైనా గ్రామ రాజకీయాల ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణ గల్లీల్లో పల్లె లీడర్లు తిరుగుతూ వ్యక్తిగత సంబంధాలు, వర్గాల ఆధారంగా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటింటి ప్రచారం, డోర్ టు డోర్ హామీలు, చివరి రోజు నగదు, బహుమతుల పంపిణీపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నేటితో ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో ప్రధాన పార్టీలు చివరి ప్రయత్నాలకు తెరతీశాయి. భారీ ర్యాలీలు, వాహన ప్రచారం, స్టార్ క్యాంపెయినర్ల రాకతో పట్టణాలు రాజకీయ రంగులతో నిండిపోయాయి. ఓటర్లను ఎవరు ఎంతవరకు ప్రభావితం చేయగలిగారన్నది పోలింగ్ రోజున తేలనుంది.

**డబ్బే ప్రధాన ఆయుధం...**

ఈసారి ఎన్నికల్లో డబ్బే ప్రధాన ఆయుధంగా మారింది. ప్రతి వార్డులోనూ అభ్యర్థులు లక్షల నుంచి కోట్ల వరకు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రచార వాహనాలు, ఫ్లెక్సీలు, డిజిటల్ ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, రవాణా సదుపాయాలు!!అన్నింటికీ భారీగా ఖర్చవుతోంది.

**పార్టీలకన్నా వ్యక్తులే ప్రధానంగా మారిన పోటీ..**

పార్టీ గుర్తులకన్నా అభ్యర్థుల వ్యక్తిగత బలం, ఆర్థిక సామర్థ్యమే ప్రధానంగా మారింది. ఒకే పార్టీకి చెందిన అభ్యర్థుల మధ్యే తీవ్ర పోటీ నెలకొనడంతో లోపల పొత్తులు–బయట కత్తులు అన్న పరిస్థితి ఉత్పన్నమైంది. పైకి ఐక్యతగా కనిపిస్తున్నా, లోపల మాత్రం కౌంటర్ ప్రచారం, అసంతృప్త వర్గాల చర్చలు బహిర్గతమవుతున్నాయి. చైర్మన్ పదవులే అసలు లక్ష్యం.. ఎన్నికల ఫలితాల తర్వాత చైర్మన్ పదవులే అసలు లక్ష్యంగా రాజకీయ వ్యూహాలు రచించబడుతు న్నాయి. ఇప్పటి నుంచే ఎవరు గెలిచినా తమ మద్దతు కావాలంటూ అంతర్గతంగా ఒప్పందాలు జరుగుతున్నట్లు సమాచారం. గెలిచిన కౌన్సిలర్లకు కీలక పదవులు, అభివృద్ధి పనుల హామీలు ఇస్తూ ముందస్తు లెక్కలు వేసుకుంటున్నారు.

**రిజర్వేషన్లు తెచ్చిన అసంతృప్తి..**

రిజర్వేషన్ల కారణంగా పలువురు ఆశావాహులకు టికెట్లు దక్కకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీసింది. కొందరు నాయకులు తమకు అనుకూలం కాని వార్డుల్లో పోటీ చేయడం లేదా ఇతర వార్డుల నుంచి బరిలోకి దిగడం కనిపిస్తోంది. దీనితో స్థానిక అభ్యర్థులు, కార్యకర్తల్లో అసహనం వ్యక్తమవుతోంది

**పట్టణ గల్లీలో పల్లె రాజకీయాలు...**

గ్రామ స్థాయిలో రాజకీయ పట్టు ఉన్న నేతలు పట్టణ గల్లీల్లో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కుటుంబ పరిచయాలు, కుల బంధాలు, వ్యక్తిగత సహాయాల ప్రస్తావనతో ఓటర్లను తమవైపు తిప్పుకునే యత్నం సాగుతోంది. చివరి రోజున జోరైన ప్రచారం..నేటితో ప్రచారం ముగియనుండటంతో అభ్యర్థులు చివరి రోజు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగారు. డోర్ టు డోర్ ప్రచారం, చిన్న సమావేశాలు, రోడ్ షోలు, ముఖ్య నాయకుల పర్యటనలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

**ఫలితాలపై ఉత్కంఠ...**

ఎవరి లెక్కలు ఎంతవరకు ఫలిస్తాయో, డబ్బు,బలం,వ్యూహాల్లో ఎవరు ముందుంటారో అన్న ఉత్కంఠ పట్టణ ప్రజల్లో నెలకొంది. పోలింగ్ రోజు ఓటరు నిర్ణయమే రాజకీయ భవిష్యత్తును తేల్చనుంది.

# 48 గంటల ముందు ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదు

### మొదటి పేజీ తరువాయి..

విషయాన్నీ ప్రదర్శించరాదని, ఆయా పోలింగ్ ప్రాంతాలలోని ప్రజలను ఆకర్షించే ఉద్దేశంతో ఎలాంటి కార్యక్రమాలను చేపట్టకూడదని, ఎన్నికల ప్రచార విషయాన్ని ప్రచారం చేయకూడదని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పై కార్యక్రమాలు చేపట్టినట్లయితే నిషేధిత ఆజ్ఞలను ఉల్లంఘించిన వ్యక్తికి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష ,జరిమానా విధించబడుతుందని స్పష్టం చేశారు. అందువల్ల ఈ



విషయాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు సహకరించాలని కోరారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**వెంకట్రామ నర్సింగ్ హోమ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం**



**కట్టంగూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త.** గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ సర్పంచి ముక్కామల శ్యామల శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూర్ మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెంకట్రామ నర్సింగ్ హోమ్, నకిరేకల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సంయుక్తంగా ఉచిత దయాబెటిక్ ఫుడ్ అండ్ జనరల్ సర్జరీ హెల్త్ క్యాంపును ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉచిత క్యాంపులను కట్టంగూరులో ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రౌతు శిరీష మాట్లాడుతూ లేజర్ సర్జరీ, దయాబెటిక్ ఫుట్ ట్రీట్మెంట్ వంటి అధునాతన చికిత్స ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోకి అందుబాటులోకి వచ్చిందని, అవసరం ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామ నర్సింగ్ హోమ్, నకిరేకల్ నిర్వాహకులు డాక్టర్ రౌత్ వీరబ్రహ్మం, డాక్టర్ రౌతు శిరీష, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు గోశిక గోమాపతి, ఐతగోని లక్ష్మీనారాయణ గౌడ్, మాదగోని రామకృష్ణ, పంచాయతీ వార్డు సభ్యులు ఏనుగు సైదులు, ఏకుల సుజాత సైదులు, శ్రీరామ సంధ్యా వీరేశం, కానుగు శ్రీను, పులకరం శ్రీను, ఆసుపత్రి సిబ్బంది స్వామి, నాగభూషణం, సరిత, ఇమ్రాన్, పూజ, అనిల్, సుధీర్,సైదులు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పుష్పాలంకరణ వేడుకకు హాజరైన మాజీ చైర్మన్ తోట రమేష్.

**మంగపేట ఫిబ్రవరి8, ప్రభాతవార్త.**



మంగపేట మండలం నర్సింసాగర్ గ్రామానికి చెందిన మంగపేట మండల పిఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ సహోదరుడు కాడబోయిన రవీందర్మమత దంపతుల కుమార్తెలు అక్షయ,వినీతల పుష్పాలంకరణ వేడుక చెల్పూరు గ్రామం భూపాలపల్లి జిల్లా ఇంజనీరింగ్ గణేష్ మండపం లో జరగగా ఈ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మాజీ చైర్మన్ తోట రమేష్. ఈ కార్యక్రమంలో వీరి వెంట మాజీ పిఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ మాజీ డైరెక్టర్ సిద్దంశెట్టి లక్ష్మణరావు మల్లూరు దేవస్థాన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పూజారి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నర్సింసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ మండల యూత్ నాయకులు గొని రమేష్ మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నాడు కొనలేని పరిస్థితి... నేడు అమ్మలేని దుస్థితి...

**ఎలాంటి పర్మిషన్లు లేకుండానే వెలుస్తున్న వెంచర్లు.**

**తలలు పట్టుకుంటున్న కొనుగోలు దారులు**

**మండలంలో ఇళ్ల స్థలాల ధరలు తుస్సు మన్నాయి.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో గత ఐదు సంవత్సరాల నుంచి ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారు చేసేది ఏమీ లేక తలలు పట్టుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో మండలంలో ఎలాంటి పర్మిషన్లు లేకుండానే రహదారులు వేసి వెంచర్లు చేయడం కూడా జరిగింది. ప్రధానంగా మండలంలో మండల కేంద్రంతో పాటు పసర గ్రామంలో పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. గత కొద్ది సంవత్సరాల క్రితం ఉధృతంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిన ఈ వ్యాపారం గత రెండు సంవత్సరాలుగా నీరుగారి స్టాక్ మార్కెట్ మాదిరిగా తలకిందులై పడిపోయింది. దీంతో ప్లాట్లు కొన్న వారు అవసరాలకు అమ్ముకోలేక కొనేవారు లేక ధర లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పరిస్థితి అధ్వాన్నంగా ఉండడంతో ప్లాట్లు చేసే వారు కూడా ముందుకు రావడం లేదు. ఒకటి అర కోర చేసిన కొనేవాడు లేక,వ్యాపారులు సుముఖంగా లేరు. ప్లాట్లు కొందామన్న ఆలోచన ఉన్నవారు కూడా తటస్థంగా మారారు. ప్రధానంగా పసర లో ప్లాట్లకు పూర్వవైభవం రావాలంటే ఇప్పట్లో సాధ్యం కాదు అన్నట్టుగా మారింది. కారణం ఏంటన్నది అర్థం కాక ప్లాట్లు అమ్మేవారు కొనేవారు ఆలోచనలో పడ్డారు.



ఒకప్పుడు నాటుకుంటే రెండు మూడు సంవత్సరాల్లో డబల్ అవుతుందన్న ఆలోచన కొనుగోలు దారుల్లో ఉండేది అలాంటిది ఇప్పుడు ప్లాట్లు పై ఇన్వెస్ట్ చేయాలంటే జంకుతున్నారు. ఆరోగ్యం కోసం కుటుంబ అవసరాల కోసం అమ్ముదామన్న కొనేవారు దొరకక గతంలో ప్లాట్లు కొన్న వాళ్ల సమయానికి డబ్బు రానప్పుడు ప్లాట్ ఉండి ఏమి లేక ఏమి అంటూ గునుకుంటున్నారు. మళ్లీ ప్లాట్ల ధరలు రెక్కలు వస్తేనే మార్కెట్ కొంచెం రెపరెపలాడుతూ ఉంటుందని కొనేందుకు మధుపరులు ఆసక్తి చూపుతారని ఆరంగంలో అనుభవం ఉన్న పలువురు అభిప్రాయపడుతున్నారు.

## అధికార పార్టీ అభ్యర్థులు గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం...

**వరంగల్ మేయర్ గుండు సుధారాణి**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే వార్డులలో అభివృద్ధి సాధ్యమని వరంగల్ మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. ఆదివారం మెట్ పల్లి పట్టణంలో పలు కార్నర్ మీటింగ్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు 17 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైలారపు లింబాద్రి తో కలిసి వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు పేద మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచే పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం ఒక కాంగ్రెస్ పార్టీ అని అన్నారు గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో పేద మధ్యతరగతి ప్రజల కు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా పేద కూడా కడుపునిండా అన్నం తినాలని సంకల్పంతో రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యాని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం 2 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల ఊబిలోకి లాగినా కూడా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. వార్డులు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపిస్తేనే మరింత అభివృద్ధి చెందుతాయని త్రాగునీరు రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు తప్పకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు వరంగల్ మేయర్ గుండు సుధారాణి, 17వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైలారపు లింబాద్రి, మైలారపు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మంగపేట ఫిబ్రవరి8, ప్రభాత వార్త.**



మంగపేట ఎస్.ఐ. టీ వీఆర్ సూరి మరదలు కావ్య పూలమాల వేసి నివాళ్లు తెలిపిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు పాలకుర్తి నియోజకవర్గం తొర్రురు మండలం లోని మడిపల్లి గ్రామం లో మంగపేట యస్ ఐ టివిఆర్ సూరి మరదలు కావ్య ఇటీవల కాలం లో హార్ట్ ఎటాక్ తో స్వర్గస్థులు అవ్వగా ఈరోజు వారి నివాసం వద్ద దశదిన కర్మల కార్యక్రమం జరుగగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు తెలిపి ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి శ్రద్ధాంజలి ఘటించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి , జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు వళ్ళిపల్లి శివయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య,జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, పూజారి సమ్మయ్య, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్,రంజిత్, భూతం పవన్,తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం అన్నారు. పౌరులు ప్రభుత్వ సంస్థల నుంచి సమాచారాన్ని అధికారికంగా తీసుకోవడానికి ఇది ఒక సాధనమని అన్నారు. దీని వల్ల అవినీతి తగ్గించడం, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ప్రభుత్వ విధుల్లో పారదర్శకతను పెంపొందించేందుకు సహ చట్టం ఉపయోగపడుతుందని ఆయన విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా గృహహింస చట్టం, డయల్ 100, నిర్బంధ విద్య చట్టం, ఇతర మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహ చట్టం జోనల్ సెక్రటరీ పరంకుశం నర్సయ్య, జిల్లా సెక్రెటరీ సామల్ల గంగాధర్, యు భాగ్యలక్ష్మి, ఈసీ మెంబర్ ఎస్. విజయలక్ష్మి, ఎన్. లక్ష్మి నారాయణ, ఎన్. కిషన్, జి. ప్రశాంత్, మురళీధర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

**NAME CHANGE**

I,POCHANA JYOTHI,W/o.POCHANA VIJAYA BHASKAR REDDY.Resident of.Q.No.3-203,Srinagar Colony, Mellacheruvu,Suryapet,T.G,I have changed my name to POCHANA JYOTHILAKSHMI DEVI.W/o.POCHANA VIJAYA BHASKAR REDDY for all future purposes.

I, POCHANA JYOTHI LAKSMI DEVI,W/o. POCHANA VIJAYA BHASKAR REDDY,Resident of Q. No. 3-203,Srinagar Colony,Mellacheruvu,Suryapet District,T.S.Pincode. 508246. declarethat I am also known as I POCHANA JYOTHI to resolve discrepancies in my daughter's Tenth mark sheet.Sd / Pochana Jyothi Lakshmi Devi,Mellacheruvu.

## రాజేష్ మృతికి పోలీసుల వేధింపులే కారణం..



.. కోదాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:

దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని, ఇది పోలీసుల అతి ప్రవర్తన వల్లే జరిగిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ధ్వజమెత్తారు. ఆదివారం పట్టణంలోని రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాజేష్‌ను అక్రమంగా నిర్బంధించి, కోర్టులో హాజరుపరచకుండా నాలుగు రోజుల పాటు చిత్రహింసలకు గురిచేశారని ఆరోపించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెప్పుకునే ప్రభుత్వం, దళితులపై జరుగుతున్న ఇలాంటి దాడులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ మరియు ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసి, సమగ్ర విచారణ జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు ఈ ఘటనపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇది కేవలం ఒక యువకుడి మృతి మాత్రమే కాదని, దళిత సమాజంపై జరుగుతున్న దాడిగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం భారీ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వారి వెంట మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి లు ఉన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి జాతర

అనంతగిరి ఫిబ్రవరి 08 ప్రభాత వార్త:



మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గంగమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు. అమీనాబాద్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు జాతరలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులు డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు.అనంతరం గంగమ్మ తల్లికి నైవేద్యాన్ని సమర్పించుకుని,.ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.గోపతీ వంశస్థుల ఆద్వర్యంలో గత 30 సంవత్సరాలుగా జాతర జరగడం ఆనవాయితీగా వస్తోంది ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏటా అంగరంగ వైభవంగా జాతర జరిపారు.ఆదివారం ఉదయం నుండి బంధువులరాకతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నవీన్ కుమార్ పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు.

## క్రీడా దుస్తులు పంపిణీ



నడిగూడెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వై వి ఆర్ యువసేన ఎప్పుడు ముందుంటుందని వైవిఆర్ యువసేన వ్యవస్థాపకులు ఎలుగూరు కిరణ్ తెలిపారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాలీబాల్ క్రీడలో నిత్యం ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులకు వైవిఆర్ యువసేన ఆధ్వర్యంలో 50 వేల రూపాయల విలువగల 100 క్రీడా టీ షర్టులను పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంతోపాటు, గ్రామంలో వై వి ఆర్ యువసేన ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు కూడా చేపడుతామని తెలిపారు.క్రీడాకారులు సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా క్రీడా దుస్తులు పంపిణీ చేసిన వై వి ఆర్ యువసేన వ్యవస్థాపకులు కిరణ్ ను క్రీడాకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు వీరస్వామి మృతి

చిలుకూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవా

స్తిపిఐ సీనియర్ నాయకులు పుట్టపాక వీరస్వామి (86) అకాలంగా తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతి పట్ల సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయన హార్థిక దేహాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. వీరస్వామి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని పలువురు నాయకులు అన్నారు. వీరస్వామి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు కస్తూరి సైదులు, చేపూరి కొండల్, బాలబోయిన రాంబాబు, దొడ్డ నాగేశ్వరావు, ముత్తారెడ్డి, పుట్టపాక కళావతి, సుల్తాన్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఎస్ ఐ సురేష్ రెడ్డి సస్పెండ్ అయ్యేంతవరకు ఎమ్మార్పీఎస్ పోరాటం



చిలుకూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవా

క్ర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి సస్పెండ్ అయ్యేంతవరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని ఎంఎస్పి జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని మాధవ గూడెం గ్రామంలో గ్రామ సభలో ఆయన మాట్లాడారు. కల రాజేష్ మృతి చెంది ఇప్పటికి రెండు నెలలు కా వస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి రాజేష్ మృతి పట్ల కనీస స్పందన లేదన్నారు. ఎస్ ఐ సురేష్ రెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయలేకపోతున్నా రూ అనిస్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు 19వ తేదీన చిలుకూరులో రాజేష్ సంతాప జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాతంగి వీరస్వామి, మాదాస్ గోపి బాబు, సుజాత, లక్ష్మి తదితరులు ఉన్నారు.

## వంచన చేస్తున్న కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి:



కోదాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :

తెలంగాణను దోచుకుంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. ఆదివారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, రంగా థియేటర్ చౌరస్తా వద్ద ప్రసంగించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అక్రమాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలకు పాల్పడుతోందని, మరోవైపు బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర పాలకులు కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలను వంచిస్తున్న పార్టీలకు మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కుటుంబ పాలన, అవినీతి రాజ్యమేలుతోందని కాంగ్రెస్ అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోదాడ అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, జుట్టు కొండా సత్యనారాయణ,కొప్పుల నరసింహారెడ్డి, మురళీధర్ రెడ్డి, వంగవీటి శ్రీనివాస్,బండారు కవిత రెడ్డి, అంజి యాదవ్, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల వెంకటరామయ్య,నూనె సులోచన, యదా రమేష్, యశ్వంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




## కళ్యాణ మండపానికి విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



:స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కల్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేశారు. కోదాడకు చెందిన విశ్రాంత అధ్యాపకుడు మునగలేటి ఉత్తరయ్య, వసంత దంపతులు రూ.50,001 (యాభైవేల ఒక్క రూపాయి) ఆదివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టివెంకటరత్నం, కొండా వెంకట సత్యనారాయణ, పసుపులేటి బిక్షం, వందనపు దయాకర్ ,వందనపు సూర్యప్రకాశరావు, చెన్నూరు వెంకటేశ్వర్లు (బాబు), దివ్వెల శ్రీనివాసరావు ,బుస్సా మహేష్, గజ్జి అప్పారావు, వందనపు మోహన్ రావు, బోనగిరి ఉపేందర్, చెన్నూరు లోకేశ్వరరావు , ఎస్ ఎన్ మూర్తి,వందనపు చంద్రమోహన్ మోహన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల యూనిట్ గా యూరియా

నడిగూడెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార

_:యూరియా కొనుగోలుకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లో మార్పులు చేశారు. ఈ మేరకు ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. ఏ మండలంలోనైనా యూరియా పొందే అవకాశం ఉండడంతో రైతులకు ఇబ్బంది కలుగుతుంది. ఆందోళనలు కూడా జరుగుతున్నాయి. ఈ నేపద్యంలో రైతులు యూరియా బుకింగ్ చేసుకునే విధానంలో ప్రభుత్వము మార్పులు చేసింది. ఇక భూమి ఉన్న మండలంలో మాత్రమే యూరియా కొనుగోలు చేసేలా యాప్ లో కొత్త వెర్షన్ ప్రవేశపెట్టారు. రైతులంతా తమ సెల్ ఫోన్లలో పాత యాప్ డిలీట్ చేయాలి. ప్లే స్టోర్ ద్వారా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ నూతన వెర్షన్ 1.0.6 ను డౌన్లోడ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. నూతన వెర్షన్లో రైతులకు భూమి ఉన్న మండలం మాత్రమే డిస్ప్లే అవుతుంది. దీంతో స్థానిక సొసైటీలు డీలర్ల నుంచే యూరియా పొందే అవకాశం ఉంటుంది. వెంటనే రైతులు యాప్ అప్డేట్ చేసుకొని సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. కొంతకాలంగా ప్రస్తుతం ఉన్న యాప్ తో రైతులు గందరగోళంలో పడ్డారు. వేరే ప్రాంతాల వారు కూడా వచ్చి యూరియా కొనుగోలు చేయడంతో సొంత మండలంలో ఉన్న రైతులకు యూరియా అందరిని పరిస్థితి ఏర్పడింది. దీంతో స్పందించిన ప్రభుత్వం కొత్త యాప్ వెర్షన్ ప్రవేశపెట్టి రైతుల ఇబ్బందులను తొలగిస్తుంది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నడిగూడెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :

స్థానిక కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974



75 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా సమావేశమై గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశ లో సాధించిన విజయాలను నెమరు వేసుకున్నారు. చదువు నేర్పిన గురువులు పసుపులేటి బిక్షం, హబీబుద్దీన్ లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగటం సంతోషంగా ఉందని చదువు నేర్పిన గురువులు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిల్లంచర్ల సత్యనారాయణ, మహమ్మద్ అఫ్జల్, కొండా వెంకన్న, విద్యాసాగర్, రఘు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ వనములో సౌండ్ హీలింగ్ థెరపీ



**నాగార్జునసాగర్, ప్రభాతవా ఫిబ్రవరి, 8:**

అంతర్జాతీయ బౌద్ధ కేంద్రం నాగార్జునసాగర్ లోని బుద్ధ వనములో సౌండ్ హీలింగ్ థెరపీని ఆదివారం బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన ఆధ్వర్యంలో సౌండ్ హీలింగ్ థెరపీ నిపుణులు జితేంద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ వనము మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో సందర్శకులచే ధ్యానాన్ని చేయించిన అనంతరం వారిచే సౌండ్ హీలింగ్ థెరపీని చేయించారు. ఈ సందర్భంగా బుద్ధ వనం సందర్శకులకు పలు పరికరాల ద్వారా సౌండ్ హీలింగ్ అనుభూతిని చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సౌండ్ హీలింగ్ థెరపి నిపుణులు జితేంద్ర మాట్లాడుతూ మానవ జీవితంలో పని ఒత్తిడి, మానసిక ఆందోళన మధ్య ప్రజలు ప్రశాంతత కోసం అన్వేషిస్తున్నారని ఈ క్రమంలోనే ప్రాచీన భారతీయ చికిత్స పద్ధతులకు ఆధునిక విజ్ఞానం తోడై పుట్టుకొచ్చిందే సౌండ్ హీలింగ్ థెరపీ అన్నారు. శబ్ద తరంగాల ద్వారా శరీరాన్ని, మనసును పునరుత్తేజం చేసే ఈ ప్రక్రియ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. తెలంగాణ టూరిజం ఎండి సూచనల మేరకు ఆదివారంనాడు ఈ కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ లోని బుద్ధవనములో నిర్వహించమన్నారు. సౌండ్ హీలింగ్ అంటే కేవలం సంగీతము, శబ్దాలు వినడం కాదని ఇది శరీరంలో కణాల స్థాయిలో జరిగే ఒక అంతర్గత మసాజ్ లాంటిది అన్నారు. మన శరీరంలో అధిక శాతం నీటితో నిండి ఉంటుందని ఆ నీటిలో తరంగాలు వేగంగా ప్రయాణిస్తాయని సౌండ్ హీలింగ్ లో ఉపయోగించే ప్రత్యేక పరికరాలతో వెలువడే కంపనాలు శరీరంలోని కణాలను స్పృశించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందన్నారు. ఇటువంటి సౌండ్ హీలింగ్ థెరపీ ద్వారా పలు తరంగాలు శరీరంలోకి ప్రవేశించి ఒత్తిడిని తగ్గిస్తాయి అన్నారు. అంతేకాక గాఢ నిద్ర పడుతుందని, దీర్ఘకాలిక కీళ్ల నొప్పులు, మైగ్రేన్ లాంటి బాధల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. విద్యార్థులు మరియు ఉద్యోగులలో జ్ఞాపకశక్తి మెరుగవుతుందని సృజనాత్మకత, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. అంతేకాక అధిక రక్తపోటును నియంత్రించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. సౌండ్ హీలింగ్ ప్రక్రియలో సాధారణ సంగీతం కంటే భిన్నంగా ఉండే ఫ్రీక్వెన్సీ కలిగిన పలు పరికరాలను ఉపయోగిస్తామని వాటిలో ఖిగాంగ్ఖి అనే పెద్ద లోహపు పళ్లెం వంటి పరికరం, ట్యూనింగ్ ఫోర్క్స్ లాంటి పరికరాలతో శరీరంలోని నిర్దిష్టమైన ప్రదేశాలలో కంపనాలు పంపడానికి ఉపయోగపడతాయన్నారు. మన భారతీయ సంప్రదాయంలో శంఖం, గంటలు సైతం సౌండ్ హీలింగ్ థెరపీలో భాగమే అన్నారు. తెలంగాణ టూరిజం ఉన్నత అధికారుల సూచనలను బట్టి నాగార్జునసాగర్ లోని పర్యటక కేంద్రాలలో ఈ సౌండ్ హీలింగ్ థె రపీ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. వీరితోపాటు బుద్ధ వనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు తదితరులు ఉన్నారు.

## నాగార్జున సాగర్ వార్త

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి

**పెద్దవూర ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఉట్లపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితురాలు వాసుదేవుల తేజ తెలిపిన వివరాల ప్రకారం... గేదె ఉదయం ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో మేత మేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. గేదె విలువ సుమారు రూ. 50వేలుఉంటుందని తెలిపారు. దీంతో ఆర్థికంగా నష్టపోయానని వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా ముువ్వా వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

**త్రిపురారం, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త:.**

మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత శ్రీశ్రీశ్రీ మువ్వా వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారి త్ర యా త్ని క కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఘనంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించినట్టు దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 6 నుండి 9 వరకు యాజ్ఞని కులు కారంపూడి వంశీకృష్ణమాచార్యులు, ఆలయ అర్చకులు కనగాల రాజశేఖర శర్మ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తం గా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ వేడుకలను పురస్కరించుకొని ఎదుర్కోలు, కళ్యాణ మహోత్సవం, నిత్యాహావ నం,



బలిహరణ అనంతరం దేవతామూర్తులను గ్రామ సేవకు తరలించి భక్తుల పూజలందుకున్నారు. అనంతరం దాతల సహకారంతో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న పుణ్య దంపతులు భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శివనామస్మరణతో మార్మోగిన చామలేడు

### శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర ప్రారంభం

**గుర్రంపోడు , ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**

:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామంలోని పురాతన శ్రీశ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి శ్రీశైలం వరకు శివస్వాములు ఆదివారం పాదయాత్రగా బయలుదేరారు. శివ దీక్షా పరులు ఇరుముడి (జ్యోతిర్ముడి) ధరించి, కాలినడకన మల్లన్న దర్శనానికి కదిలారు. శ్రీశ్రీ ఉమామహేశ్వర ఆలయంలో శివస్వాములు ఉదయాన్నే స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కొప్పోజు నాగరాజు గురుస్వాముల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం గురుస్వామి సన్మానించారు. ఈ సందర్భంగా చామలేడు పురవీధుల్లో స్వాముల ఊరేగింపు నిర్వహించగా, గ్రామమంతా "ఓం నమః శివాయ" అనే నామస్మరణతో మార్మోగింది. మహాశివరాత్రి నాటికి శ్రీశైల మహాక్షేత్రానికి చేరుకోవడమే లక్ష్యంగా ఈ పాదయాత్ర సాగనుంది. నల్లమల అటవీ ప్రాంతం గుండా శివస్వాములు కాలినడకన



ప్రయాణించనున్నారు. మార్గమధ్యంలో స్వాములకు పలుచోట్ల భక్తులు, గ్రామస్థులు అల్పాహారం, మంచినీటి సౌకర్యాలను కల్పించారు. ఫిబ్రవరి 8 నుండి 18 వరకు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. జ్యోతిర్ముడి ధరించి పాదయాత్రగా వచ్చే శివస్వాములకు నిర్ణీత సమయాల్లో స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. చామలేడు నుండి బయలుదేరిన స్వాములకు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు మంగళహారతులతో ఘనంగా వీడ్కోలు పలికారు.

## మున్సిపల్ ఎన్నికలపై పకడ్బందీగా నిఘా

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు చెక్‌పోస్టులు, వీడియో సర్వైలెన్స్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అక్రమ మద్యం కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించినా, డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోమవారం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నికల నియమావళిని గౌరవించి శాంతియుత ఎన్నికలకు సహకరించాలని కోరారు. ప్రచారానికి బయటి నుంచి వచ్చిన వ్యక్తులు సోమవారం సాయంత్రం ఐదు గంటలలోపు సిరిసిల్ల మున్సిపల్ పరిధిని ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా ఆదేశించారు .సిరిసిల్ల ఓటర్లు ఉత్సాహంగా ముందుగానే పోలింగ్ స్టేషన్ చేరుకొని వాళ్ళ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు .

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. ప్రణాళిక ప్రకారం ముందుకు...మున్సిపల్ ఎన్నికల కోడ్ విడుదల అయిన వెంటనే ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పక్కా ప్రణాళిక ప్రకారం..అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించి, పూర్తి చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పక్కాగా చేసేలా ప్లాన్ రూపొందించారు. సిరిసిల్ల, వేములవాడ లోని సినారె కళామందిరాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ కౌంటింగ్ కేంద్రాల్లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. సిరిసిల్ల, వేములవాడలోని స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పలుమార్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## అహంకారానికి ఆత్మగౌరానికి మధ్య జరుగుతున్న యుద్ధం

### ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కేటీఆర్ కు లేదు నేతన్నలకు నిరంతరం ఉపాధి కొరకు కోటి చీరాల ఉత్పత్తిచేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

సిరిసిల్లలో జరిగే మున్సిపల్ ఎన్నికలు అహంకారానికి ఆత్మగౌరవానికి జరిగే యుద్ధమని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్నలకు నిరంతరం ఉపాధి కొరకు కోటి మంది మహిళలకు కోటి చీరలు అందించే విధంగా ఉత్పత్తిని అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన 300 కోట్లను విడుదల చేశామని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కు సిలిండర్ అందించామని అన్నారు. సిరిసిల్ల ప్రజలు తీసుకునే నిర్ణయానికి రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులకు సన్న ధాన్యానికి 500 బోనస్ అందజేసి రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యాన్ని అందజేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అందించడం కేటీఆర్ ఇష్టం లేదని పేర్కొన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. నేతన్నలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఈ ప్రాంత నేతన్నల కు మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో 35 వేల అంత్యోదయ కార్డులు ఉండే దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు, డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యూరియా యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి.

మునగాల , ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

:రైతులు యూరియా యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఏవో బి రాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో యూరియా పొందాల్సి న రైతులు ఫర్టిలైజర్ యాప్ తో యూరియా ను పొందాలని తెలిపారు. గతంలో జిల్లాల వారీగా పెట్టిన యాప్ మండలానికి కుదిస్తూ మండలంలోని సొసైటీ పరిధిలో రైతులకు సొసైటీలో, మండలంలోని ప్రైవేటు పలు రకాల దుకాణాల్లో యాప్ ఆధారంగా ఆన్లైన్ చేసుకొని 24 గంటల్లో తీసుకోవాలన్నారు. ప్రతి రైతు అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ఒకసారి యూరియా బుక్ చేసుకున్న రైతు తిరిగి 15 రోజుల తర్వాత పొందవచ్చు అన్నారు. యూరియాకు ఎలాంటి కొరత లేదని సరిపడేంత యూరియా అందే అవకాశం ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు.

## యూరియా కొరతకు అధికారులే బాధ్యత వహించాలి

అనంతగిరి ఫిబ్రవరి 08 ప్రభాత వార్త:

యూరియా కొరతకు అధికారులే బాధ్యత వహించాలని,యూరియా యాప్ లో యూరియా బుక్ చెసుకోలేక రైతులు అవస్థలు పడుతున్నా ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదని మాజీ సర్పంచ్ లింగా రాఘవ రెడ్డి ఓ ప్రకటన ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రవేశపెట్టినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు యూరియా కొరత అధికమవుతుందని ఆయన అన్నారు. యూరియా యాప్ వినియోగంపై అధికారులు రైతులకు అవగాహన కల్పించకపోవడం రైతు వేదికలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో మండలల్లో యూరియా ఉన్నప్పటికీ,యాప్తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు.బస్తాల యూరియా ఉన్నట్లు యాప్లో చూపిస్తున్నా,రైతులు బుకింగ్ చేసుకోలేకపోతున్నారనీ చెప్పారు.యాప్ కోసం రైతులు పనులు మానేసి చూసుకోవాల్సి వస్తుందని అన్నారు.యూరియా ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో అర్థం కాక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ తెలిపారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిభిరం

నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



అమరజీవి నూతక్కి గంగాధర రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన 38వ నెల నెల ఉచిత వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో 146 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిభిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ రంజిత్ రావెళ్ల ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ), డాక్టర్ బీ.హర్షవర్ధన్ ఎంబిబిఎస్ రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిభిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అందువలన ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని చెప్పారు. గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, , షేక్ తానీష రోగులకు సేవలు అందించారు. వైద్య శిభిరానికి వచ్చిన రోగులకు మాటూరి శేషగిరిరావు, కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కొప్పుల వెంకటరామిరెడ్డి , ట్రస్ట్ సభ్యులు కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, వల్లంచెట్ల భాస్కరరావు, మంకెనపల్లి నరసింహారావు, ,.కొత్త సోమశేఖర్, షేక్ అబ్దుల్ నబీ, కొత్తూరు వెంకటాచారి, సామాల మల్లికార్జునరావు , కోడూరు రామకృష్ణ, బొడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన గ్రామ కమిటీ ఎన్నిక

తరిగొప్పుల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండల పరిదిలోని మాన్సింగ్తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ కత్తుల కొమురయ్య, జాల్బాయ్తండా సర్పంచ్, సేవాలాల్ సేన మండలధ్యక్షుడు సభవత్ అల్పతి నాయక్ ఆధ్వర్యంలో సేన గ్రామ అధ్యక్షుడుగా లకావత్ సురేష్ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతీఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



దుగ్గొండి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోని మహ్మదాపురం గ్రామంలో మిట్టగడపల వెంకటయ్య తొమ్మిది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందగా వారి యొక్క కుటుంబ సభ్యులను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మహ్మదాపురం గ్రామ సర్పంచ్ గోగుల శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి వారి యొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణంరాజు, క్లస్టర్ ఇంచార్జ్ గోగుల ప్రకాష్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాలడుగుల రాజయ్య, వార్డు సభ్యులు పాలడుగుల ప్రశాంత్ రెడ్డి లతా, అశోక్, ప్రధాన కార్యదర్శి మురారి గోవర్ధన్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు పాలడుగుల రామచంద్రు, మారెల్లి సురేష్, ఆడెప్ గోవర్ధన్, కామ వేణు, రంపిశ శివాజీ, పొన్నం రాంబాబు, బొడిగా ఐలయ్య, శ్రీను, ఎడ కుమారస్వామి, గంధం సమ్మయ్య, కీసర స్వామి, ఎలగంటి పాపయ్య, రమేష్, సదానందం, రవి, చందు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



దుగ్గొండి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోని శివాజీ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బుస్సారీ రాజేశ్వర్ రావు కవితల కుమార్తె సారీ ఫంక్షన్కి నర్సంపేట బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగె నర్సింగరావు శివాజినగర్ సర్పంచ్ సుకినే నాగరాజులు హాజరై ఆశీర్వదించారు. వీరితో పాటు చలపర్తి సర్పంచ్ కోటగిరి భాస్కర్, గుడ్డెల్లులపల్లి సర్పంచ్ జంగిలి రాజు మాజి మండలయూత్ అధ్యక్షులు నరిగే ప్రవీణ్ శివాజినగర్ గ్రామ అధ్యక్షులు అధ్యక్షులు సుకినే శ్రీనివాస్ గ్రామ ఉపసర్పంచ్ బస్సారీ రామారావు యూత్ నాయకులు ప్రతీష్ బస్సారీ హరీష్ తిరుమలరావ్ మోర్తల గణేష్ కర్ణాకర్ వార్డు మెంబెర్స్ కాలే వాణి శ్రీనివాస్ బూర్గుల రాజేశ్వర్రావు బోరగని రజిత బొల్ల స్వామి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



దుగ్గొండి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోని శివాజీనగర్ గ్రామానికి చెందిన అంగిరిక రతీష్ మృతిచెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ గ్రామ పార్టీ తరఫున 11వేల రూ. ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ బుస్సారి రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి బుస్సారి మనోహర్రావు, వార్డ్ మెంబర్లు, మాజీ ఉపసర్పంచ్ గణేష్,మాజీ వార్డ్ మెంబర్ రజిత, రామారావు తిరుమలరావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు....



చండూర్ రూరల్.ఫిబ్రవరి8,ప్రభాతవార్త:

చండూరు మండలంలో గల కొండాపురం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.గ్రామంలో గౌడ కులపెద్దలు,ఆడపడుచులతో పిల్లలతో మేకపోతులు,కోడిపుంజులు, కొబ్బరికాయలు, పూలు, పండ్లతో స్వామివారికి అంగరంగ వైభవంగాఎల్లమ్మ తల్లికి మైసమ్మ తల్లికి బోనాలతో నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామ సర్పంచ్ గిరి కర్ణాకర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుణగంటి సత్తయ్య,గుణగంటి లింగస్వామి,గౌడ సంఘం నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## గంట మల్లమ్మకు నివాళులు

చండూర్ రూరల్.ఫిబ్రవరి8,ప్రభాతవార్త:



చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి నాయకుడు గంట నగేష్ తల్లి గంట మల్లమ్మ మృతి చెందగా,పార్థివ దేహానికి ప్రజానాట్యమండలి నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బొమ్మరబోయిన వెంకన్న,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుడిగపాక జగన్,జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్,మర్రిగూడ వార్త రిపోర్టర్ సిద్ధ గొని మహేష్,వృత్తికార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామలింగచారి, నారాయణపురం ప్రజాపక్షం రిపోర్టర్ కలకొండ సంజీవ,ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బరిగెల శ్రీను,ఇరిగి మధు,మొగుదాల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.గంట మల్లమ్మ మృతిపట్ల వారు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలి

కూసుమంచి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :

మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేక,రైతు కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏఐకేఎంఎస్ ) ఆధ్వర్యంలో మోడీట్రంపుల దిష్టి బొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శ బజ్జూరి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ కార్పొరేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ లాభాలు చేకురుస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బ్రిటీష్ పాలనలో పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను, మేడే స్ఫూర్తి తో సాదించుకున్న 8గంటల పనిదినాలను రద్దు చేస్తు నాలుగు లేబర్ కోడ్లను తీసుకవచ్చి కార్మిక వర్గానికి ద్రోహం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి,ప్రపంచానికి అన్నం పెడుతున్న రైతాంగానికి సాదించుకున్న సబ్సిడీ లను ఎం ఎస్ పి చట్టాన్ని అడ్డుకోవడమే కాకుండ వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పొరేట్లకు దారాదత్తం చేయడానికి నూతన విద్యుత్ చట్టం, నూతన విత్తన చట్టం రూపొందించి అమలుకు పూనుకోవడం.రైతు వ్యతిరేక విధానాలకు అద్దం పడుతుందని అన్నారు.పోరాడి సాదించుకున్న ఉపాధి హామీ పథకం చట్టాన్నకి తిలోదకాలు ఇస్తున్నారని ఎద్దేవ చేసారు.రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకోవచ్చారని అన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## వెంకట్రామ నర్సింగ్ హోమ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం



**కట్టంగూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త,** గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ సర్పంచి ముక్కామల శ్యామల శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూర్ మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెంకట్రామ నర్సింగ్ హోమ్, నకిరేకల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సంయుక్తంగా ఉచిత డయాబెటిక్ ఫుడ్ అండ్ జనరల్ సర్జరీ హెల్త్ క్యాంపును ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వి నియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ సంద ర్భంగా ఉచిత క్యాంపులను కట్టంగూరులో ఏర్పాటు చేయడం పట్ల నిర్వా హకులను అభి నందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రౌతు శిరీష మాట్లాడుతూ లేజర్ సర్జరీ, డయాబెటిక్ ఫుట్ ట్రీట్మెంట్ వంటి అదనాతన చికిత్స ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోకి అందుబాటులోకి వచ్చిందని, అవసరం ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామ నర్సింగ్ హోమ్, నకిరేకల్ నిర్వాహకులు డాక్టర్ రౌత్ వీరబ్రహ్మం, డాక్టర్ రౌతు శిరీష, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు గోశిక గోమాపతి, ఐతగోని లక్ష్మీనారాయణ గౌడ్, మాదగోని రామకృష్ణ, పంచాయతీ వార్డు సభ్యులు ఏనుగు సైదులు, ఏకుల సుజాత సైదులు, శ్రీరామ సంధ్యా వీరేశం, కానుగు శ్రీను, పులకరం శ్రీను, ఆసుపత్రి సిబ్బంది స్వామి, నాగభూషణం, సరిత, ఇమ్రాన్, పూజ, అనిల్, సుధీర్, సైదులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**చిట్యాల, ఫిబ్రవరి 8, ప్రభాత**

ఈ నెల 12 చేపట్టిన దేశభక్తి సమయం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ చైర్మన్ సీతారాములు పిలుపునిచ్చారు. స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వల్ల మన భారతదేశానికి ముఖ్యంగా వ్యవసాయ రంగం తీవ్ర ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చిందని దీనికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 9 ,10 తేదీల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో మరియు 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని అమెరికా యొక్క ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ దాని చెప్పు చేతుల్లో నడుస్తున్నటువంటి మతోన్మాద బీజేపీ విధా నాలను ఎండగట్టాలని ప్రజలందరూ పెద్ద ఎత్తున సిపిఎం ఇతర ప్రజా సంఘాలు చేస్తున్నటువంటి పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీనివాస్, పామనగుళ్ల అచాలు, శీలా రాజయ్య, లడే రాములు, చిరబోయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# షిర్డీ సాయిబాబా ఆలయానికి భక్తుల మహా పాదయాత్ర

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామంలోని చిన్న షిర్డీ సాయిబాబా ఆలయం నుంచి మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా దర్శనార్థం బయలుదేరిన భక్తుల మహా పాదయాత్ర బృందం ఆదివారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని శ్రీ అంజనేయస్వామి ఆలయానికి చేరుకుంది. స్వామివారి దర్శనానంతరం గుండ్రాంపల్లి గ్రామం మీదుగా మహా పాదయాత్రను కొనసాగించారు. ఈనెల 4వ తేదీన పేరకలపాడు చిన్న షిర్డీ నుండి ఆలయ మేనేజింగ్ ట్రస్టీ శానంపూడి శ్రీహరి ప్రారంభించిన ఈ మహా పాదయాత్ర సుమారు 900 కిలోమీటర్లకు పైగా ఈ పాదయాత్ర సాగుతుందని పేర్కొన్నారు. గత



ఏడాది 13వ సారి షిర్డీ పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది 14వ సారి షిర్డీ మహా పాదయాత్రను చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, కొండారెడ్డి, సత్యసాయి, విజయ్ కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ కారింగు శ్రీకాంత్ గౌడ్ కుటుంబానికి తోటి డ్రైవర్ల చేయూత

**కట్టంగూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త,**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ కారింగ్ శ్రీకాంత్ గౌడ్ కుటుంబానికి తోటి డ్రైవర్లు చేయూతనందించారు. ఈ మేరకు వారు సేకరించిన రూ.40 వేల నగదును శ్రీకాంత్ గౌడ్ కుటుంబానికి అందజేసి తమ వితరణను చాటుకున్నారు. ఈ కార్య క్రమంలో కట్టంగూరు మండల డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెంజర్ల సైదులు, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పొడిచేటి లింగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి షేక్ అక్బర్ సలీం, ఉపాధ్యక్షులు చిత్తలూరి సైదులు, చిక్కుల్ల లింగస్వామి, కమిటీ సభ్యులు చెరుకు రవి, బొల్లం వెంకన్న, నర్సింగ్ రమేష్, వీరమల్ల నాగేష్, పాలకూరి వెంకన్న, పొడిచేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలు సమాజానికి దిక్సూచి కావాలి

## : సర్పంచి బొల్లెపల్లి రామనాథం



**గరిడేపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** పత్రికలు సమాజానికి దిక్సూచి కావాలని సర్పంచి బొల్లెపల్లి రామనాథం అన్నారు. ఆదివారం మండలంలోని కీతవారిగూడెం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎల్లావుల వెంకటేష్ యాదవ్ లకు పూలమాలలు, శాలువులతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర ఎంతో కీలకమైందని, ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత పాత్రికేయులదేనని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచి నిజమైన సమాచారంతో ప్రజలను చైతన్యవంతుల్ని చేయడమే పత్రికల లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెదమర్తి అంజి, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన నాయకులు కీత పరుశురాం, షేక్ సైదా హుస్సేన్, నర్సింగ్ వెంకన్న, నర్సింగ్ కాశయ్య, పోలంపల్లి సైదులు, గుండు వీరబాబు, దాసరి నాగేంద్రబాబు, షేక్ సలీం, చనగాని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వేముల పుష్పకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి, ప్రజా గాయకు రాలు వేముల పుష్ప జన్మ దినాన్ని పురస్క రించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఆవుల మాధవి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం నకిరేకల్‌లోని ఆమె నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యాసామాగ్రిని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేముల పుష్ప భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, ప్రజల పక్షాన మరిన్ని గీతాలు ఆలపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వలిగొండ సత్యనారాయణ, ఆవుల రమేష్, మెట్టు నాగశంకర్, మెట్టు పరమేష్, పొలిమేర దశరథ పాల్గొన్నారు.

# ఎన్విరాన్మెంట్ కాపాడటంలో మై హోమ్ సిమెంట్స్ కు అవార్డులు

**మేళ్లచెరువు, ఫిబ్రవరి08, ప్రభాత వార్త:**

మేళ్లచెర్వు మై హోమ్ సిమెంట్స్ పరిశ్రమ పరిధిలోని వేపలమాదారం చౌటుప్పల్ మైన్స్ కు వివిధ విభాగాల్లో మొదటి బహుమతులు లభించినట్లు ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో గనుల పర్యావరణ, సంరక్షణ 31వ వారోత్సవాల ముగింపు వేడుకలు హైదరాబాదు శంకర్ పల్లిలో ఆదివారం జరిగాయి. ఈ సెలబ్రేషన్స్ లో వివిధ జోన్ ల నుంచి మైన్స్ టీమ్స్ పాల్గొన్నట్లు చెప్పారు. అవార్డులు రావడానికి కృషి చేసిన సంబంధిత అధికారులను ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసరావు అభినందించారు .



# చింతలపాలెం మండలం ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక



**చింతలపాలెం (ప్రభాత వార్త) ఫిబ్రవరి 8:** ఉప సర్పంచ్ ల మండల అధ్యక్షుడిగా దొండపాడు గ్రామానికి చెందిన గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఉప సర్పంచ్ లు ఫోరం అధ్యక్షుని ఎన్నిక నిమిత్తం సమావేశం అయ్యారు. ఉప సర్పంచ్‌ల మండల ఉపాధ్యక్షులుగా శోభనాద్రి గూడెం గ్రామానికి చెందిన సూరం శెట్టి ధనలక్ష్మి హనుమంతరావు, ప్రధాన కార్యనిర్వాహన అధికారిగా వజినపల్లి గ్రామానికి చెందిన రామిశెట్టి హరీష్, కార్య నిర్వహణ అధికారిగా రేబల్లె గ్రామానికి చెందిన గడ్డం రాజశేఖర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన అన్ని గ్రామాల్లో ఉప సర్పంచ్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హుజూర్ నగర్ మున్సిపాలిటీలో పోటాపోటీ....

### నేడే చివరి రోజు మద్యం డబ్బుల పంపిణీ షురూ.....

### చైర్మన్ అభ్యర్థులకు చమటలు పట్టిస్తున్న రెబల్స్,

### ఇండిపెండెంట్‌లు అన్నీ వార్డుల్లో వేడెక్కిన ప్రచారం

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు జోరు పెంచారు. గత కొన్ని రోజులుగా చేస్తున్న ప్రచారం చివరి రోజు దగ్గర పడుతుండడంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసు కునేందుకు తొక్కిన గడపనే మళ్లీ తొక్కుతూ ఓటర్లను బ్రతిమాలటం కాళ్ల వేలా పడటం కనిపిస్తుంది. పట్టణంలోని 28 వార్డులలో ఎక్కడ చూసినా మైకుల హోరు ప్రచారాల జోరు పెరిగింది. మున్సిపాలిటీ బీసీ జనరల్ కావడం తో చైర్మన్ పదవికి అధికారం కాంగ్రెస్ పార్టీ లో పోటీ పెరిగింది. గత మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు లు ఈసారి మున్సిపల్ పీఠం చేపట్టేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నారు. అందులో భాగంగా చైర్మన్ అభ్యర్థులుగా ఉన్న వీరు తమకు అను కూలమైన నాయకులకు కార్య కర్తలకు వివిధ వార్డులలో పోటీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి ఎన్నికలకు సిద్ధమయ్యారు. పూర్తిస్థాయిలో పార్టీ బి ఫామ్ ఇప్పించేందుకు కృషి చేసి కొత్త మేరకు సఫలీకృతమైన మిగతా చోట్ల వారికి సంబంధించిన అభ్యర్థులు కొంతమంది ఇండిపెండెంట్ లు గా బరిలో నిల్చున్న పరిస్థితి కనపడుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల మున్సిపాలిటీలో హస్తం పార్టీకి తిరుగుండదని భావించిన ప్రస్తుతం ఆ పరిస్థితి అనుకూలంగా లేకుండా పోయింది. ఒకవైపు బీఆర్ఎస్ పార్టీ నుంచి బలమైన ఎక్కువ వార్డులలో అభ్యర్థులు బరిలో ఉండటం, అలాగే పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు రెబల్స్ బెడద కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. మొత్తం 28 వార్డుల లో కాంగ్రెస్ పార్టీ హై 25 వార్డులో పోటీ చేస్తుండగా సిపిఐ రెండు స్థానాలు సిపిఎం ఒక స్థానంలో పోటీ చేయడం జరుగుతుంది. ఈ వార్డుల లో సైతం కొంతమంది కాంగ్రెస్ టికెట్ ఆశించి బంగపడి రెబల్ అభ్యర్థులుగా నిలిచారు. ముఖ్యంగా పార్టీ చైర్మన్ అభ్యర్థులుగా పేర్కొంటున్న దొంత గాని శ్రీనివాస్ గౌడ్ పోటీ చేస్తున్న 20 వ వార్డు లో, తన్నీరు మల్లికార్జున్ పోటీ చేస్తున్న 21వార్డుల్లో రెబల్స్, ఇండిపెండెంట్ల పోటీ బెడద ఉన్నట్లు సమాచారం. మరో అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కుల మల్లయ్య సైతం 18 వ వార్డులో పోటీ చేస్తూ గెలిస్తే చైర్మన్ అభ్యర్థి అవుతారనే వార్తలు సైతం వినిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా వార్డులలో పోటీ చేస్తున్న అభ్యర్థులు డబ్బు మద్యం, చికె న్ ఇతర నిత్యావసర వస్తువు లను పంపిణీ చేసి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు కనిపిస్తుంది. గత మున్సిపల్ ఎన్నికలతో పోలిస్తే ఈసారి కాంగ్రెస్ పార్టీ కి రెవల్స్ బెడద ఎక్కువైంది. ముఖ్యంగా ఆ పార్టీ నుంచి పోటీ చేస్తున్న పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు అనేక చోట్ల రెబల్స్ బెడద విపరీతంగా ఉంది. అనాదిగా పార్టీని నమ్ము కున్నటువంటి వారికి టికెట్లు ఇవ్వలేదని, ఇతర పార్టీ నుంచి వచ్చిన వారికి టికెట్లు ఇచ్చారని పాత కాంగ్రెస్ నేతలు పార్టీ నాయకత్వంపై గుర్రుమంటు న్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అభ్యర్థులు పెద్ద ఎత్తున మద్యం, డబ్బు పంపిణీ చేస్తూ గెలుపు పై ఎంతో ఆశ తో ఉన్నారు. అయితే మున్సిపల్ చైర్మన్ గా రిజర్వే షన్ ప్రకారం బీసీ నుంచి పురుషులకు అవకాశం ఇస్తే వైస్ చైర్మన్ పదవి జనరల్ మహిళ కు ఇచ్చే అవకాశం ఉందని కొంత మంది తమ కుటుంబ మహిళలను ఎన్నికల్లో నిల బెట్టినట్లు ఊహాగానాలు విని పిస్తున్నాయి. ఏది ఏమైనా ఎన్నికల అనంతరం పట్టణంలో అన్ని వార్డులలో చాప కింద నీరులా ఉన్న పార్టీ గ్రూపు రాజకీయాలు పెరిగి ఘర్షణలు పెరిగిపోతాయని ఆలోచన, వార్త లు గుప్పు మంటు న్నాయి. ఇక పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్ని ప్రయత్నాలు చేసిన ఓటర్ నాడి ఎలా ఉందో వారికెవరికీ అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు ఈనెల 11న జరిగే మున్సిపాలి టీ ఎన్నికల్లో ఓటరు ఎవరికి ఓటు వేస్తారనేది ప్రతి ఒక్కరికి ప్రశ్నార్థకం గా మారింది. ఈ క్రమంలో 13న ఎన్నికల ఫలి తాలు కొందరికి సంతోషాన్ని మరి కొందరికి వేదనను కలిగించక తప్పదనే విషయం హుజూర్ నగర్ మున్సిపాలిటీ లో అందరికీ తెలిసిందే.

## ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవు

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ



**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 08, ప్రభాత వార్త:** మున్సిపల్ ఎన్నికల ప్రభుత్వ భవనాలునేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కై వినియోగించు కుంటన్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ పోలింగ్ ముందు రోజైన ఫిబ్రవరి 10, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 11న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, మిర్యాలగూడ, హాలియా, నందికొండ, చండూరు, దేవరకొండ, చిట్యాల మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ మున్సిపాలిటీలలో పోలింగ్ నిర్వహణకై వినియోగించుకుంటన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు, ఇతర భవనాలకు పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున రెండు రోజులు స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఉద్యమకారుడి కుటుంబానికి పరామర్శ

కట్టంగూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త,



కట్టంగూరు మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుడు ఉట్కూరి ఏడుకొండలు సోదరుడు ఉట్కూరి పెంటయ్య అకాల మరణంతో ఆ కుటుంబాన్ని ఆదివారం తెలంగాణ ఉద్యమకారుడు పోగుల నరసింహ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా పెంటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఉట్కూరి ఏడుకొండలు, ఎరుకల మల్లేష్, యల్మకండి ప్రభాకర్, ఐతగోని సైదులు, ఐతగోని రామకృష్ణ, లింగస్వామి పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 11న స్థానిక సెలవుగా ప్రకటించిన జిల్లా కలెక్టర్. జిల్లా ఎన్నికల అధికారి. బి .చంద్రశేఖర్

నల్లగొండ ప్రభాతవార్త .ఫిబ్రవరి 8



ఈనెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, మిర్యాలగూడ, హాలియా, నందికొండ, చండూరు, దేవరకొండ, చిట్యాల మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను ఈనెల 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మున్సిపల్ ఎన్నికలు జరిగే అన్ని మున్సిపాలిటీల పరిధిలోని పబ్లిక్ మరియు ప్రైవేట్ అండర్ టేకింగ్స్ , ఫర్మ్ లలో పని చేసే ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ చట్టం 1881 కింద చెల్లింపుతో కూడిన సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అందువల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర 6 మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, ఇతర అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగులు, పబ్లిక్ ప్రైవేట్ అండర్ టేకింగ్, ఫర్మ్ ల లో పనిచేసే ఉద్యోగులు మున్సిపల్ ఎన్నికలలో ఓటు వేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎంఎల్ఏ వేముల వీరేశం



**చిట్యాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వేముల వీరేశం పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కమ్మంపాటి సతీష్ , టిడిపి నాయకులు అర్రూరి సత్తయ్య, వంగూరి నవీన్ తదితరులు తమ తమ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రానున్న రోజుల్లో చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మాజీ కో ఆప్షన్స్ సభ్యుడు పాటి మాధవరెడ్డి, ఇబ్రహీం, పాటి నర్సిరెడ్డి, జడల చిన్న మల్లయ్య యాదవ్, లక్ష్మీ నరసింహ, పాటి దివాకర్ రెడ్డి ఉన్నారు.

## సమాజానికి దిక్సూచి రచయితలే !

### ప్రముఖ వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 08, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలో ఆదివారం ఉదయం 11 గంటలకు యుటిఎఫ్ భవన్ లో తెలంగాణ సాహితి భూతం విమల స్మారక సాహిత్య సంస్థ సంయుక్త నిర్వహణలో శ్రీమతి భూతం విమల స్మారక జాతీయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వాగ్గేయకారులు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న నల్ల బంగారం కథా సంపుటి రచయిత్రి శ్రీమతి స్వర్ణ కిలారి నగదు పురస్కారం రూ.5116/ లు మరియు జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కృష్ణ కౌండిన్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారులు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ.. సమాజంలో గురుతరమైన బాధ్యత రచయితలదని కవులు రచయితలు నిరంతరం సామాజిక సమస్యల పట్ల స్పందిస్తూ తమ రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు రచయిత అయిన భూతం ముత్యాలు తన శ్రీమతి విమల స్మారకర్థం పురస్కారాన్ని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఒక రచయితకు పురస్కారాన్ని ప్రధానం చేసే సాహితీ లోకంలో విమలకు ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించడం ప్రశంసనీయమని అన్నారు జాతీయ పురస్కార స్వీకర్త స్వర్ణ కిలారి మాట్లాడుతూ ఈ పురస్కారం చాలా గొప్పదిగా భావిస్తున్నానని రచయిత్రిగా తనకు మరింత బాధ్యత పెంచినదని తన వంతు కర్తవ్యం గా సామాజిక సమస్యలు ప్రతిబింబించే మరిన్ని రచనలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు కమిటీ చైర్మన్ ప్రముఖ నవలా రచయిత భ్రాంత ముత్యాలు, ఆచార్య బన్న ఐలయ్య డాక్టర్ జివి రత్నాకర్ ప్రముఖ జీవకవి మునాసు వెంకట్ ,మేరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ పగడాల నాగేందర్ ,డాక్టర్ సిద్దంకి యాదగిరి, డాక్టర్ నిమ్మ బాబురావు, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్ ,డాక్టర్ మహమ్మద్ హసేన, అవార్డు కమిటీ కార్యదర్శి గేర నరసింహ, డాక్టర్ సాగర్ల సత్తయ్య ,రామ్ బ్రహ్మాచారి బండారు శంకర్ , మాదగాని శంకరయ్య ,పగిడిపాటి నరసింహ, నిమ్మల భీమార్జునరెడ్డి, రామ్ బ్రహ్మాచారి, పందిరి శ్యాం సుందర్, తరునోజు భీష్మాచార్య, సిలివేరు లింగమూర్తి ,పుప్పాల మట్టయ్య, పరిపూర్ణాచారి, మోత్కూరి శ్రీనివాస్, పందిరి శ్యాంసుందర్ పాల్గొన్నారు.



## మహిళలు స్వతహాగా ఎదగాలి

**వలిగొండ జనవరి 8 ప్రభాతవార్త**

:మహిళలు స్వతహాగా ఎదిగి తన కాళ్లపై నిలబడి కుటుంబానికి ఆసరాగా నిలవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేకూరి మల్లేశం అన్నారు. ఆదివారం మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందించే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.చేగూరి మల్లేశం సౌజన్యంతో ఉచిత టైలరింగ్,మగ్గం వర్క్ శిక్షణ పొందిన యువతి, మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ,మహిళలు తన సొంత కాళ్లతో నిలబడాలని ఆకాంక్షతో గ్రామంలో ఉచిత టైలరింగ్ మగ్గం వర్క్ లాంటి శిక్షణ ఏర్పాటు జరిగింది అన్నారు, అదేవిధంగా మహిళలు వాళ్ళు స్వతహాగా ఎదగడానికి నేను ఎల్లవేళలా వాళ్లకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మల్లేశం టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## పరీక్షల భయాన్ని పోగొట్టడానికి ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

**మేడబోయిన మమఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్**



**రామన్నపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

విద్యార్థుల్లో ఉన్న పరీక్షల భయాన్ని పోగొట్టి పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకే ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత,మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు.స్థానిక శ్రీహిందు కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా మండల వ్యాప్తంగా 210 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలకు గ్రామీణ విద్యార్థులు భయంతో కాకుండా ధైర్యంగా రాయాడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు.ఇప్పటిదాకా చదివినది పునఃచరణ చేసుకోవాలని, విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా బాగా చదవాలని సూచించారు.వెనుకబడుతున్న సబ్జెక్టులను గుర్తించి వాటిపై దృష్టి కేంద్రీకరణ పెంచాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షులు నీలం శేఖర్, మండల నాయకులు మేడి మధుబాబు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, మండల నాయకులు పిట్టల నవీన్ కుమార్, సృజన,బోలుగుల శివమణి, శివరాత్రి మణికంఠ, శివరాత్రి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల 50 వసంతాల ఆత్మీయ సమ్మేళనం,

**,,, ఆత్మకూరు ( ఎం), ఫిబ్రవరి 8:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో198989 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులందరికీ 50 వసంతాల వయసు దాటడంతో, ఆదివారం మండల కేంద్రంలో 50 వసంతాల ఆత్మీయ కలయికతో పాటు, ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులందరికీ ఒకచోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందంటూ, పూర్వ విద్యార్థులందరూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఆటపాటలతో, సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న లోడి భాస్కర్ గౌడ్, మొరిపిరాల గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా ఎన్నికైన యాస జనార్దన్ రెడ్డిని ఈ సందర్భంగా బాల్య మిత్రులు ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం పూర్వ విద్యార్థులందరికీ జ్ఞాపికలను అందజేశారు.

## వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ ధనలక్ష్మి

**.ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీలో 7 8 వార్డులలో గత సంవత్సరం నుండి లో ఓల్టేజ్ సమస్య తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు వాడి మెంబర్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా ట్రాన్స్కో ఏ ఈ అధికారుల దృష్టికి ఆమె తీసుకెళ్లి చెప్పడంతో స్పందించిన అధికారులు కరెంటు స్తంభాలు బిగించి వైర్ లాగి సమస్యను వెంటనే పరిష్కరించారు ఈ సందర్భంగా సర్పంచ్ బీసు ధనలక్ష్మి మై చందర్ గౌడ్ మాట్లాడుతూ అన్ని వార్డులలో సమస్య ఏర్పడకుండా తగు చర్యలు తీసుకున్నామని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, మాజీ సర్పంచ్ బి.చందర్ గౌడ్ వార్డు సభ్యులు బూడిద శేఖర్ గౌడ్, ఎలగందుల సైదులు సిపిఐ నాయకులు మజ్జిగ నరసయ్య కాలనీ నాయకులు మాద సత్తయ్య రాగి నరసింహ గౌడ్ వీర సార్ కు శేఖర్ గౌడ్ జూనియర్ లైన్మెన్ జన్నాయి కోడె మురళి, శాంతి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కంచల మైసమ్మ వార్షికోత్సవ వేడుకలు

**బీబీనగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

మండలంలోని నెమరగొముల, మీది తండా పరిధిలోని శ్రీ కంచల మైసమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. దేవాలయంలో చతుర్ద వార్షికోత్సవాల సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని అమ్మవారికి ఒడిబియ్యం పోసి, నైవేద్యం సమర్పించారు. ఈ ప్రాంతంలో అమ్మవారి కృపా కటాక్షంతో అందరూ అష్టైశ్వర్యాలను పొందుతూ అమ్మవారికి నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, మీది తండా సర్పంచ్ రమావత్ సురేష్ నాయక్, ఉపసర్పంచ్ గుగులోతు రాములు, నెమరగొముల సర్పంచ్ ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ, ఉపసర్పంచ్ పాలకూర సాయి గౌడ్, వార్డు సభ్యులు ధరావత్ సుజాత రవి, ఆలయ చైర్మన్ రావత్ వెంకటేష్, వైస్ చైర్మన్ రమావత్ కిషన్, సంకురి కృష్ణ, దిరావత్ రామచందర్ తదితరులు ఉన్నారు.



## మంచి నీళ్లు కావాలని వచ్చి వృద్ధురాలి చెవి గంటీలు చోరీ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

మంచి నీళ్లు కావాలని ఇంట్లోకి వచ్చి వృద్ధురాలి చెవి గంటీలు దోచుకెళ్లిన ఘటన ఆదివారం మిర్యాలగూడ మండలంలోని జప్తీవీరప్పగూడెం గ్రామంలో జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం..... మధ్యాహ్నం 1గంట సమయంలో గుడిపాటి లింగమ్మ (80) అనే వృద్ధురాలి ఇంట్లోకి ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి మంచి నీరు కావాలని అడిగినట్టు అడిగి లింగమ్మ చెవులకు ఉన్న తులం బంగారు గంటీలు లాక్కొని వెళ్లాడు. చెవుల వెంట రక్తం కారుతున్న గంటీలు లాగడంతో తీవ్ర నొప్పికి గురైన లింగమ్మ దొంగను పట్టుకునే ప్రయత్నం చేసినా ఆగకుండా బైక్ పై పారిపోయినట్లు తెలిపింది. డయల్ 100కి ఫోన్ చేసినట్టు తెలిపారు. సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, సిఐపి ఎస్ డి ప్రసాద్ లు పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

మండలంలోని కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ హైస్కూల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిలివేరు మహేష్, ఎస్ఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి సందెల రాజేష్ ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా ప్రోత్సహిస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న విద్యార్థులు చదువుల్లో సైతం ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బందారు భగత్, కార్యదర్శి లోకదాసు పవన్, నాయకులు వివేక్, చక్రి, సాయి, మణికంఠ, కౌశిక్, శివ, సిద్దు, మునీర్ తదితరులు పాల్గొన్నారు.



## పోగుల నరసింహ గౌడ్ ఔదార్యం మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కట్టంగూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త,**

సేవా భావంతో ముందుకు వచ్చిన తెలంగాణ ఉద్యమ నాయకుడు కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన చెందిన పోగుల నరసింహ గౌడ్ తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఇటీవల కట్టంగూరు గ్రామానికి చెందిన డ్రైవర్ కారింగు శ్రీకాంత్ గౌడ్ ప్రమాదంలో మృతి చెందగా, ఆ కుటుంబాన్ని ఆయన ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, చిక్కుల్ల శివాజీ లింగస్వామి, ఎరుకల మల్లేష్, శిగ శ్రీను, యలమాకంటి ప్రభాకర్, పోలగోని రవి, గట్టిగొర్ల మధు, వివిధ పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం సర్పంచ్ బెజ్జం సాయి

మిర్యాలగూడ. ఫిబ్రవరి 8. ప్రభాతవార్త:

రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్నబియ్యం పథకాన్ని వయోవృద్ధులకు వారింటి వద్దకే చేరవేసే వినూత్న కార్యక్రమానికి సర్పంచి బెజ్జం సాయి ఆదివారం గ్రామంలో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామానికి చెందిన తనను నమ్మకంతో గెలిపించిన ప్రజలకు సేవ చేసేందుకు గాను వారికి అందుబాటులో ఉంటూ వారి మోలిక అవసరాలను తీరుస్తూ రేషన్ షాప్ కి వెళ్లలేని వృద్ధులకు వారి ఇంటి వద్దకే వారికి కేటాయించిన సన్న బియ్యాన్ని ప్రతి నెల అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజలందరూ



హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోర్తాల సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు జంగం నాగరాజు, రేవూరి సునీత, మట్టపల్లి సైదులు, వెంకన్న, వెంకట్ రెడ్డి, మల్లికార్జున్, విక్రమ్, మహేష్ తదితరులున్నారు.

## మోడల్ టెస్ట్ లు సద్వినియోగం చేసుకోవాలి

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

విద్యార్థులు మోడల్ టెస్ట్ లు సద్వినియోగం చేసుకోవాలని యూ టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో బకలవాడ పాఠశాల లో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ టెస్ట్ ప్రశ్న పత్రాలు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్ తో కలిసివిడుదల చేసి మాట్లాడారు. వార్షిక పరీక్షల పట్ల పదో తరగతి విద్యార్థులలో భయం తొలగించేందుకు ఏటా ఎస్ ఎఫ్ ఐ మోడల్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష రాయడం ద్వారా విద్యార్థి సృజనత్మాకత పెరుగుతుందన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివాలని కోరారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి విద్యారంగా సమస్యలతో పాటు మోడల్




టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, క్రీడా పోటీలు ఏర్పాట్లు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్, యుటిఎఫ్ మండల బాధ్యులు శ్రీనివాసరావు,సాజిద్ అలీ హరి రాము ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసన్న ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ వెంకటేష్ రవి తరుణ్ కళ్యాణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపల్లి లక్ష్మయ్య ను కలిసిన ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు

ఫిబ్రవరి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఆదివారం సీ డి యస్( సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్) వ్యవస్థాపకులు



మల్లేపల్లి లక్ష్మయ్య ని వారి స్వగృహంలో పివి రమణ (హైకోర్టు అడ్వకేట్ ) ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సిడిఎస్ వ్యవస్థ నిర్మాణం చేసినటువంటి సందర్భంలో వారి యొక్క కృషిని వారి బుద్ధ భవన్ కార్యక్రమాలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. సిడిఎస్ అభ్యున్నతికి పివి రమణ ఆధ్వర్యంలో 25 వేల చెక్కును అందించి వారి సేవలను ఇకముందు ప్రజలకు చేరే విధంగా వారి సేవలు ఉండాలని కోరుతూ వారికి చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి , రాష్ట్ర కార్యదర్శి బట్టు స్వామి , వరంగల్ రీజినల్ నాయకులు ఆర్కే స్వామి , కొమురయ్య , నరసింహ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిడిఎస్ వ్యవస్థాపకులు మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ లతోపాటు అన్ని వర్గాల ప్రజలు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఉన్నటువంటి సిడిఎస్ యొక్క సేవలను పొందాలని సిడిఎస్ యొక్క అభివృద్ధికి ఉపయోగపడాలని అందరినీ కోరడం

## అక్రమార్కుల చేతిలో బందీగా..పోచమ్మ తల్లి మన్యం భూమి.

.నడికుడ,ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త )

:పోచమ్మ తల్లి మన్యం భూమి అక్రమనకు గురయ్యాయనీ రెండు సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తున్న పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు భూమి అక్రమార్కుల చేతిలో బందీగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లా నడికుడ మండలం కంటత్మకూర్ గ్రామంలో శివారులోని సర్వేనెంబర్ 475/11/1 పోచమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం దాత పింగిలి మహేందర్ రెడ్డి ఎకరం భూమి అప్పటి గ్రామ పెద్దలకు చూపించారని గ్రామ వృద్ధులు తెలపడం గమనారం. ఒక ఎకరం భూమికి గాను ఇప్పుడు పోచమ్మ తల్లి గుడి ప్రాంగణ విస్తీర్ణత 7 గుంటలు మాత్రమే ఉందని మిగులు ఉన్న 33 గుంటల పోచమ్మ తల్లి భూమి అన్యకాంతం అయిందని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ కొంగోటి తిరుపతి ఫిర్యాదు చేయడంతో పోచమ్మ గుడి ప్రాంగణాన్ని పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. సోమవారం ఎమ్మార్వో దృష్టికి పోచమ్మ తల్లి భూమివిషయంతెలియపరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి గుడి నిర్మాణ పనులను పర్యవేక్షి ంచి గ్రామ ప్రజలను గ్రామాన్ని చల్లగా చూడాలని పోచమ్మ తల్లిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ లో వార్షికోత్సవ సంబరాలు

హసన్ పర్తి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త.

హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామ శివారులో గల ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్లో ఎంతో వైభవంగా పాఠశాల వార్షికోత్సవ సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా లైఫ్ కోచ్, ఫ్యామిలీ కౌన్సిలర్ రమా రావి హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. నేటి సామాజిక పరిస్థితులలో పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు సమానమని భావంతో పిల్లల పెంపకం జరగాలని కోరారు. సమయపాలన పాటిస్తూ అన్ని నైపుణ్యాలను నేర్చుకుంటూ సమగ్ర విద్యాభ్యాసన జరిగినప్పుడే సమాజానికి అవసరమయ్యే వ్యక్తి రూపొందుతాడని తెలిపారు. ఈ సి జి ఫౌండర్, సైకాలజిస్ట్ గుడల్లి శివ ప్రసాద్ మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులపై అధికంగా ఉండడం వలన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాడు. విద్యార్థులు సైతం తమ తల్లిదండ్రులు ఎలా కష్టపడుతున్నారో చూస్తూ చదువుకోవాలని సూచించాడు. పాఠశాలలో విద్యతోపాటు ఆటలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాముఖ్యతనివ్వడం ఎంతో అభినందించదగా విషయమని కొనియాడారు. విద్యార్థుల ఉపన్యాసాలతో పాటు వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్స్, పాటలు, డాన్స్, నాటకాలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ చిట్టి రెడ్డి హారిక రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, మధుకర్, సారంగపాణి, జావిద్ ఖాన్, వెంకటేష్, రాజేష్, అశోక్ రెడ్డి, రాహుల్ వర్మ, శ్వేతా రెడ్డి, శ్వేత, రజిత, రాధిక, చంద్రమోహన్, మహేష్, మురళీకృష్ణ లతోపాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## నేటి తరానికి ఆదర్శప్రాయురాలు భాష బోయిన కనకమ్మ

ఫిబ్రవరి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



సమాజంలో అసమానతలు నిర్మూలించబడి దోపిడీ పీడన వివక్షతల నిర్మూలన జరిగి సమ సమాజం ఏర్పడాలని విప్లవోద్యమం కొనసాగుతున్న నేపథ్యంలో భాష బోయిన కనకమ్మ మరణం విప్ల ఉద్యమానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో భాష బోయిన కనకమ్మ భౌతిక కాయంపై ఎర్రగుడ్డ కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో భూమి పంచాలని, కూలి పెంచాలని, ధరలు దించాలని దోపిడీ పీడన వివక్షతల నుండి ప్రజల్ని విముక్తి చేయాలని ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని, కొడుకు బీరప్పతోపాటు తల్లి భాష బోయిన కనకమ్మను తీవ్ర రాజ్య నిర్బంధం ఎదుర్కొన్నటువంటి ధీరురాలు కనుకమ్మ అని తెలిపారు. తండ్రి భాష బోయిన బౌత్ మల్లయ్య కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన కనకవ్వ కొడుకు చేస్తున్న ప్రజాపోరుకు ధైర్యాన్ని తోడునిచ్చిందని, గొర్ల పెంపకంతో కుటుంబాన్ని పోషించుకుంటూ పీడితుల పక్షపాతిగా కొడుకు చేస్తున్న ప్రజా పోరాటాలకు తల్లిగా తండ్రి బౌతు మల్లయ్య అందించిన ఎర్ర జెండాకు అండగా నిలిచిన నిలువెత్తు నిదర్శనం భాష బోయిన కనకమ్మ అని, ఆమె నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం అని కొనియాడారు.. అనంతరం సాగిన అంతిమయాత్రలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సూరారం గ్రామ సర్పంచ్ భాష బోయిన కొమురయ్య, మనుమడు భాష బోయిన సంతోష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, నేదునూరి రాజమోళి,జక్కు రాజు గౌడ్, ఊట్కూరి రాములు, ఓదెలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేర్పుల చరణ్,గ్రామస్తులు భాష బోయిన సురేష్, భాష బోయిన కుమార్, భాషబోయిన సాంబరాజు, కనకమ్మ కూతుళ్లు, మనుమలు, మనుమరాల్లు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన సెయింట్ మేరీస్ విద్యార్థులు

హసన్ పర్తి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త.

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో గల సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఢిల్లీ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ పరీక్షల్లో సత్తా చాటి ఉత్తమ ప్రతిభను కనపరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి పేర్కొన్నాడు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహనను పెంచి, వారిలో ఉన్న ప్రయోగాత్మక విజ్ఞానాన్ని వెలికి తీసే ఉద్దేశంతో నిర్వహించే ఈ ఒలంపియాడ్ పరీక్షలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాలలో విద్యార్థులను ఘనంగా అభినందించాడు. నేటి పోటీ ప్రపంచ యుగంలో ప్రతి విద్యార్థి అనుక్షణం మారుతున్న ప్రపంచకరణాన్ని అర్థం చేసుకొని చదివినప్పుడే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని ఆయన సూచించాడు. పాఠశాల స్థాయిలోనే అన్ని నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత చదువుల వైపు ప్రయాణించాలని విద్యార్థులకు సూచించాడు. ఉపాధ్యాయుల సైతం ఎప్పటికప్పుడు టెక్నాలజీని అందుకునే విధంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించాడు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందిస్తూ ప్రశంసించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ వెలగటి కల్పనా రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, సైన్స్ ఉపాధ్యాయులు తిరుమలేశ్వర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ , లలిత , శిరీష ,జాంగిర్, ప్రియాంక లు పాల్గొన్నారు.

# ఓటర్ల ఆశీర్వాదం పొందుతున్న శంకర్ రెడ్డి

**మూడవవార్డులో శంకర్ రెడ్డి విస్తృత ప్రచారం**





**నేరేడుచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీలోని మూడవ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏమిరెడ్డి శంకర్ రెడ్డి విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్ల ఆశీర్వాదం పొందుతున్నారు, ఆదివారం ఆయన మూడవవార్డులో తన గెలుపుకు సహకరించాలని ఇంటింటా ప్రచారం కొనసాగించారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బిజెపి పార్టీకి ఓటు వేసి మార్పుకు నాంది పలకాలని కోరారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నగరాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని తనను గెలిపిస్తే నేరుగా కేంద్ర ప్రభుత్వం నిధులతో వార్డుని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు, ప్రతినిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక సదుపాయాలను పరిశీలిస్తూ సమస్య ఉత్పన్నం కాగానే తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, గతంలోనే తాను వికలాంగులకు పెన్షన్లు ఇండ్లు తదితర సేవలందించాలని కౌన్సిలర్ గా ఎన్నికైతే ఇంకా అధికంగా సేవ చేసే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు, మున్సిపాలిటీ సమావేశాల లో వార్డు సమస్యల ను ఎప్పటికప్పుడు సమావేశం దృష్టికి తీసుకొచ్చి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని ఓటు వేసి గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు

# బిజెపి అభ్యర్థుల గెలుపుతో నూతన అధ్యాయం ప్రారంభం

**...... 12వ వార్డు బిజెపి అభ్యర్థి కొప్పు గెలుపు కోసం భారీ ర్యాలీ**





**నేరేడుచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డు అభ్యర్థిగా కొప్పు లక్ష్మినారాయణ గెలుపు కోసం ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చిలక రాజు కరుణాకర్, బిజెపి నాయకులు రామినేని కృష్ణయ్య, ఎడవల్లి బాటసారి, నర్సింగు నాగ సైదులు లు పాల్గొని మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అదే అభివృద్ధి మార్గాన్ని నేరేడుచర్ల లో కూడా అమలు చేస్తామన్నారు, రహదారులు తాగునీరు డ్రైనేజీ కాలువలు పారిశుద్ధం సమస్యల కు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు, మున్సిపల్ ఎన్నికలలో 12వ వార్డు బిజెపి అభ్యర్థి కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ కు ఓటు వేసి మార్పు తేవాలని ఓటర్లను కోరారు, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ 12వ వార్డులో ఇంటింటా తిరుగుతూ ప్రతి ఓటర్ ను కలుస్తూ బిజెపికి ఓటు వేసి స్థానిక అభివృద్ధి తో పాటు దేశ సమగ్రతను పరిరక్షించాలని కోరారు

# ఘనంగా గోమాతకు పూజలు, సూర్య అర్చనలు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 08ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి, శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీదేవిభూదేవిసమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భముగా గోమాతకు పూజలు, సూర్యదేవునికి ఆర్చవలు, సూర్యనమస్కారములు, కుంకుమార్చనలు, అభిషేకములు, ఆరాధనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధవశర్మ, శివధనుంజయ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనక్రిష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు తిరునాళ్ల జాతర ప్రచార రథాలు ప్రారంభం

**మేళ్లచెరువు ఫిబ్రవరి 8 ప్రభాత వార్త**



స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంబు ఆలయ ప్రాంగాణంలో ఆదివారం మహాశివరాత్రి తిరునాళ్ల జాతర ప్రచార రాధాలను వేదపండితులు కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ శివధానుంజయ శర్మ ప్రారభించారు ఈ కార్యక్రమాలలో చైర్మన్ పెండ్లి లచ్చయ్య ఈఓ శంభీరెడ్డి ధర్మకర్తలు పాల్గొన్నారు

## గనుల పర్యావరణంలో ప్రియ సిమెంట్స్‌కు అవార్డు

**మేళ్లచెరువు,ఫిబ్రవరి08,ప్రభాతవార్త:** గనుల పర్యావరణ, సంరక్షణ లో మేళ్లచెరువు మండలం రామాపురం లోని రెయిన్ (ప్రియ) సిమెంట్ పరిశ్రమకు అవార్డులు దక్కాయి.ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో గనుల పర్యావరణ, సంరక్షణ వారోత్సవాల ముగింపు వేడుకలు హైదరాబాదు శంకర్ పల్లిలో ఆదివారం జరిగాయి.ఈ వారోత్స వాలలో పాల్గొన్న ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ కంట్రోలర్ జనరల్ పంకజ్ కులశ్రేష్ట రెయిన్ సిమెంట్స్ ప్రతినిధులకు సస్టైనబుల్ డెవలెప్మెంట్, అఫారెస్టేసన్ విభాగాలలో ఫస్ట్ ప్రైజ్ ను స్వచ్ఛత,ఓవరాల్ ఫెర్మార్మెన్స్ లో సెకండ్ ప్రైజ్ లను అందజేశారు. సంబంధిత అధికారులను పరిశ్రమ జిఎం సీతారాం రెడ్డి,మైన్స్ జిఎం శ్రీనివాస రెడ్డి అభినందించారు.




# ఉచిత కంటి వైద్య శిబిరం

**మఠంపల్లి. ఫిబ్రవరి08 ప్రభాతవార్త.**



మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో నాగార్జున సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గుండా వెంకటరమణ బ్రహ్మారెడ్డి, పరిశ్రమ అధికారులు ప్రారంభించారు గ్రామస్తులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి మందులు కళ్ళజోళ్ళు అందించారు కంటిలో లోపాలు ఉండి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించేందుకు పరిశ్రమ వారు తోడ్పాటు అందజేస్తామని తెలిపారు గ్రామంలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందించాలని సర్పంచ్ కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పరిశ్రమ అధికారి పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వ హించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్,అర్చకులు పద్మనాభచార్యులు,రామాచార్యులు,లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు,ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 15 శివాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు



**నేరేడుచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఈనెల 15న మహా శివరాత్రి సందర్భంగా మహోత్స వాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు తెలిపారు, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈనెల 15న ఉదయం 5 గంటలకు ప్రత్యేక అభిషేకాలు, ఉదయం 8 గంటల నుండి స్థానిక ప్రధాన కూడలి వద్దగల రామాలయం నుండి స్వామివారికి బిందెతీర్థం ఊరేగింపు, 9 గంటల నుండి గణపతి పూజ పుణ్యాహవాచనము మండపారాధన పూజా కార్యక్రమాలు, 10 గంటల నుండి రుద్ర యాగం అనంతరం బసవ ముద్ద, రాత్రి 700 గంటలకు భక్తి పాటల ఆర్కెస్ట్రా, రాత్రి 1030 గంటల నుండి శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ మహోత్సవాలకు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నపూర్ణ విశ్వేశ్వర్ రెడ్డి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు

# కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించిన నాయకులు



**ఆలేరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షుడు నడికుడి జయంతి రావు హైదరాబాద్ నుండి జనగాం జిల్లాకు ప్రయాణిస్తున్న సందర్భంగా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలోని రోడ్డు మార్గంలో కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్ ,మీడియా విభాగం గంగదారి శ్రవణ్ కుమార్, ఆలేరు మండల ఉపాధ్యక్షులు శనిగరం హరీష్ ,సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి పరమేష్ ,సంఘ నాయకులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విజ్ఞాన విహారయాత్రకు రఘునాథపురం విద్యార్థులు



**రాజాపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ,**

రాజాపేట మండలంలోని రఘునాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహారయాత్రకు హైదరాబాద్ వెళ్లారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ(ఆర్ట్స్ కాలేజి), చార్మినార్, మక్కా మసీదు, నెహ్రూ జూలాజికల్ పార్క్, బిర్లా ప్లానెటోరియం, ఎన్టీఆర్ గార్డెన్, లుంబిని పార్క్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయా ప్రదేశాల యొక్క



ప్రాముఖ్యతను గురించి వివరించారు. విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థుల యొక్క జ్ఞానాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నర్సమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కలకుంట్ల కవిత, ఉపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి, ఎలగందుల వెంకటేష్, జూకంటి కరుణాకర్, చింతకింది శ్రీనివాస్, కీర్తి సరిత, ఇండ్ల రామచందర్, సిఆర్పి రాధిక తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 8 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మహిళలు ప్రతినెల సమావేశం నిర్వహించుకోవడానికి గ్రామ మహిళా సమైక్య భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఉద్దేశంతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ఉపసర్పంచి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# కేవలం బుకింగ్ ద్వారానే యూరియా కొనుగోలు : ఏవో పద్మ

**రాజాపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

యూరియా కేవలం యాప్ బుకింగ్ ద్వారానే కొనుగోలు జరుగుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని రాజపేట వ్యవసాయాధికారిని పద్మజ తెలిపారు. శనివారం రాజపేట విలేకరులతో వివరాలు చెప్పారు.యూరియా బుకింగ్ మొబైల్ యాప్ మీ మొబైల్ నెంబర్ ను ఉపయోగించి రైతులు యూరియా బుకింగ్ అప్ లో సులభంగా లాగిన్ అవ్వవచ్చు అన్నారు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగులో ప్రస్తుత స్టాక్ ను ఎవరైనా తనిఖీ చేయవచ్చని, యూరియా బుకింగ్ ను పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు ఆర్వోఎఫ్ ఆర్ పట్టాదారులు నాన్ పట్టా రైతులు, కౌలుదారులు మాత్రమే అర్హులని, మీ గుర్తింపును నిర్ధారించడానికి బుకింగ్ సురక్షితం చేయడానికి మీ పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ కు ఒక వన్ టైం పాస్వర్డ్ పంపబడుతుందని, రిటైలర్లు నివేదించిన రియల్ టైం స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చున్నారు. బుకింగ్ విజయవంతంగా పూర్తి అయిన తర్వాత రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుందని చెప్పారు. భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుందని, పంపిణీ సమర్థవంతంగా నిర్వహించడానికి సాగు విస్తీర్ణం ప్రకారం బుకింగ్ లు నిర్దిష్ట విరామాలతో బహుళ విడతలుగా విభజించబడతాయని, జిల్లాలోని ఏదైనా రిటైలర్ లేదా పి. ఎ. సి. ఎస్. నుండి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసే సౌలభ్యం రైతులకు ఉందన్నారు . మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చని, సాగు ట్యాబ్ లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీల్లేదని పద్మజ చెప్పారు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్ గా ఉంటుందని, ఆ తర్వాత ఉపయోగించకపోతే స్టాక్ ను తిరిగి సిస్టం లోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటోమేటిక్గా గడువు ముగుస్తుందన్నారు. ఫర్టిలైజర్ యూరియా యాప్ అనేది మన జిల్లాలో నేటి నుండి అమలు లోకి వస్తుందని, రైతులు యూరియా కేవలం ఆప్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు . భౌతికంగా యూరియా డిస్ట్రిబ్యూషన్ జరగదన్నారు.

## యాదగిరి గుట్ట వార్త

# సామూహిక పారాయణం

**రాజాపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి జై శ్రీమన్నారాయణ భక్త బృందం చే సామూహిక సహస్ర పారాయణ కార్యక్రమం జరిగింది. శ్రీ లలితా సహస్ర పారాయణం శ్రీ విష్ణు సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలు జరిగాయి అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, రంగ లక్ష్మి, రావి నాగమణి, భోగ లతా, బిర్రు భాగ్యలక్ష్మి, బెజుగం స్వప్న, ఉప్పల స్వప్న, రేపాక వైష్ణవి, పెంట రజిత తదితరులున్నారు

# పలుగుల మైసమ్మ దేవాలయ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**తుర్కపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలుగుల మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో నూతన సంవత్సర క్యాలెండర్ను దేవస్థాన చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇటుక పల్లి భాస్కర్, కోశాధికారి నాగపురి రమేష్ ముఖ్య అతిథి సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు ,ఉప సర్పంచ్ జేరిపోతుల బాల నర్సయ్య ,వార్డు సభ్యులు కమిటీ సభ్యులు తోడేటి జహంగీర్, పలుగుల లింగయ్య, మాజీ సర్పంచ్ బాల్రాజ్, ఆలయ పూజారి, గ్రామస్తులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 8 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బుద్ధి ఐలమ్మ మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు మనుమళ్లకు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధమల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కుట్ల ఇస్తారి ,ఆలేటి శ్రీశైలం ,శాప కనకయ్య పాల్గొన్నారు

# చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**ఆలేరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలు, ఆయన అనుసరించిన విలువలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆలేరు మండలం మంథపురి గ్రామంలో గ్రామ సర్పంచ్ పసుల సతీష్ రెడ్డితో కలిసి నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, పరాక్రమం, దేశభక్తి, ప్రజల పట్ల ఆయనకు ఉన్న బాధ్యత భావం యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని



పేర్కొన్నారు. సమాజంలో దేశభక్తి భావన పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామాభివృద్ధితో పాటు సాంస్కృతిక విలువల పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని, ప్రతి గ్రామంలో మహనీయుల విగ్రహాలు ఉండటం ద్వారా రాబోయే తరాలకు వారి గొప్పతనం తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల శంకర్, పెరపు రాములు, పల్లె సంతోష్, ఉప సర్పంచ్ దంతురి స్వామి,కుళ్ళ సత్తయ్య, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 10 న మెగా హెల్త్ క్యాంప్

**తుంగతుర్తి . ఫిబ్రవరి 8. ప్రభాత వార్త**

ఈనెల 10 న మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించబడుతుందని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పాలవరం సంతోష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంపులో యశోద ఆసుపత్రి వైద్యులు జనరల్ ఫిజీషియన్ ,ఆర్థోపెడిక్ ,కార్డియాలజిస్ట్ ,గైనకాలజిస్ట్ డాక్టర్లు పాల్గొంటారనీ వీటితోపాటు రక్త పరీక్షలు ,డయాబెటిస్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని పరిసర ప్రాంత ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు తల్లాడ కేదారి ,పులుసు వెంకన్న ,వెంకట్ నారాయణ ,గిరి ,శ్రీనివాస్ ,పప్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భయం వీడి నిర్భయంగా పరీక్షలు వ్రాయాలి

**తుంగతుర్తి . ఫిబ్రవరి 8. ప్రభాత వార్త**

పరీక్షలు వ్రాసే సమయంలో భయం వీడి నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని షెడ్యూల్ కులాల సహాయ సంక్షేమ అధికారి యం తారాబాయి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో డివిజన్ స్థాయి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేరణ తరగతులలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల ముందు ప్లాన్ ప్రకారం గా చదవాలని ఏ సబ్జెక్టులలో తమకు అర్థం కాని విషయాలను ఉపాధ్యాయుని లేదా తోటి మిత్రులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణతే భవిష్యత్తును నిర్ణయిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో




సంక్షేమ శాఖ అధికారులు రామానుజాచార్యులు, నాగేందర్, నీలిమ ,గీత ,మమత వెంకటేశ్వర్లు సలీం, రాజు, ఉపాధ్యాయులు అబ్బయ్య, శోభ, శ్రావణ్, రామచంద్రు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమం

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 08(ప్రభాత వార్త )**

జాజిరెడ్డిగూడెం మండలంలో ఆదివారం అర్వపల్లి గ్రామంలో జరిగే శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా మరియు రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమం మద్దిరాల మండలం గోరంట్ల పాఠశాల చందన ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా మత్తు బారినబడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువతకు మరియు ప్రజలకు సందేశాలతో అవగాహన కల్పిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్నారు.జాతరలు ఉత్సవాలు వారాంతసంతలు మరియు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సెలవు రోజులలో ఖాళీ సమయంలో మత్తు పదార్థాలు మదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా జనచైతన్య చేస్తూ యువతకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల శారీరక మానసిక ఆరోగ్య ఆర్థిక సమస్యలు మరియు ప్రమాదాలు అగత్యాలు ఎన్నో జరుగుతాయి అందుకనే విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది ధూమపానం



మద్యపానం ఆరోగ్యానికి హానికరం నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతుల మైకు పట్టుకుని విచిత్ర వేషధారణతో ప్రచారం చేస్తూ రాష్ట్రం మొత్తం గంజాయి మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది మరియు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పీడీలు మల్లేష్ సార్ మరియు సైదులు సార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపాక సత్యం గారు మరియు రేఖ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ రేఖ గారు మరియు భక్తులు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆర్యవైశ్యులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:**

హాలియా మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆర్యవైశ్యులంతా కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని ఇది గతంలోనే సభ్యులంతా తీసుకున్న నిర్ణయం అని అధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి బిఆర్ఎస్ కౌన్సిలర్గా గెలిపించుకున్నామని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్ గా చిట్టిపోలు శ్రీదేవి కరుణసాగర్ ను గెలిపించుకోవాలని, అదేవిధంగా 7వ వార్డులు అత్యధికంగా ఉన్న ఆర్యవైశ్యులంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మిగతా వార్డులలో కూడా ఇదే విధంగా ఓటు వేయాలన్నారు. కొంతమంది సంఘంలో చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని అది సరికాదని మేము, మాతో పాటు అనేక వర్గాల వారు వ్యాపారంలో భద్రత, రక్షణ, అభివృద్ధి కోరుకుంటా మే తప్ప రాజకీయాలు చేయమన్నారు. నాడు జానారెడ్డి మా ఆర్యవైశ్యుడైన ధన మల్లయ్య ను ఎంపీపీగా మిర్యాలగూడ రైస్ మిల్లర్ అధ్యక్షుడిగా చేసిన ఘనత వారిది అన్నారు. వ్యాపార వర్గాలను దృష్టిలో ఉంచుకొని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని దానికి అందరూ కట్టుబడి ఉండాలని అభ్యర్థించారు. విలేకరుల సమావేశంలో చీదెళ్ల లింగయ్య, తేలపోలు శేఖర్, చిట్టిపోలు యాదగిరి, పాంపాటి శ్రీనివాస్, యాద ఈదయ్య, నేలటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నకిరేకల్ డివిజన్ లో "తపస్ (గిశిగీళీ) ప్రాంతీయ కార్యాలయం" ను ప్రారంభించి జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్

**నకిరేకల్ .ప్రభాతవార్త .ఫిబ్రవరి 8**

నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి, శాలిగౌరారం మండలాల ఉపాధ్యాయులు సేవల ! సంఘం విస్తరణ నిమిత్తం తపస్ ) "తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం" యొక్క, ప్రాంతీయ కార్యాలయం ను ( రీజినల్ ఆఫీస్ ) ఈ రోజు నకిరేకల్ పట్టణం లో జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్ ప్రారంభిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు,ఈ రీజినల్ పరిధిలోని ఉపాధ్యాయులు తపస్ (గిశిగీళీ) సేవల ను వినియోగించుకోవాలని, ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు లో చొరవ చూపిన తపస్ శ్రేణును అభినందిస్తూ వారికీ జిల్లా శాఖ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారుఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి ఇరుగు శ్రీ రామ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్ , నకిరేకల్ తపస్ అధ్యక్షులు శ్యామ్ , ఉపాధ్యక్షులు కందగట్ల బాలాజీ , ప్రధాన కార్యదర్శి దేవేందర్ , కేతేపల్లి అధ్యక్షులు దాసరి శంకర్ , ప్రధాన కార్యదర్శి కృష్ణ , శాలిగౌరారం అధ్యక్షులు ఆనంతుల వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు బ్రహ్మదేవర నరేష్ ,,, కేతేపల్లి మండలం కార్య వర్గ సభ్యులు గంజి అమరేందర్ ,మునుగోడు అధ్యక్షులు మిర్యాల మురళి , నార్కట్ పల్లి అధ్యక్షులు పల్లగొర్ల విష్ణు , పాల్గొన్నారు.




## సూర్యాపేట వార్త


# ఈనెల 10 న మెగా హెల్త్ క్యాంప్



**తుంగతుర్తి . ఫిబ్రవరి 8. ప్రభాత వార్త**

ఈనెల 10 న మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించబడుతుందని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పాలవరం సంతోష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంపులో యశోద ఆసుపత్రి వైద్యులు జనరల్ ఫిజీషియన్ ,ఆర్థోపెడిక్ ,కార్డియాలజిస్ట్ ,గైనకాలజిస్ట్ డాక్టర్లు పాల్గొంటారనీ వీటితోపాటు రక్త పరీక్షలు ,డయాబెటిస్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు తల్లాడ కేదారి ,పులుసు వెంకన్న ,వెంకట్ నారాయణ ,గిరి ,శ్రీనివాస్ ,పప్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# సమ్మక్క-సరళమ్మ జాతరలో పాల్గొన్న జాజిరెడ్డిగూడెం బీఆర్ఎస్ నాయకులు

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 08 (ప్రభాత వార్త):**



మేదారం సమ్మక్క-సరళమ్మ జాతరకు జాజిరెడ్డిగూడెం మండల బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లి దేవతలను దర్శించుకున్నారు. ఆదివాసీ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు తాడూరి యాదగిరి, మురళి, ఉపేందర్, నలుగురి రాము, మరిపెల్లి మల్లికార్జున, వల్లపు సురేష్ తదితరులు పాల్గొన్నారు. జాతర ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, నాయకులు భక్తులతో కలసి జాతర ఉత్సాహాన్ని ఆస్వాదించారు.

# బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ ధ్యేయం

**చిట్యాల, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**



బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ ధ్యేయమని బి.ఎస్.పి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఇబ్రం శేఖర్ అన్నారు. ఆదివారం బి.ఎస్.పి నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు గ్యార శేఖర్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ, బహుజన సమాజ్ పార్టీ మాత్రమే పేదలు, బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధికి నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తుల కాన్సిరాం, దయాకర్, కిరణ్, వాసు, మాద్యాల, మేడి నరేష్, ఔరేండి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# దాయం విక్రం రెడ్డి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



తుంగతుర్తి. ఫిబ్రవరి 8. ప్రభాత వా

మండల పరిధిలోని వెంపటి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ప్రజా నాయకుని సేవలను చిరస్మరణీయంగా నిలిపేందుకు దాయం విక్రమ్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు పార్టీలకతీతంగా గ్రామ ప్రజలు భూమి పూజ చేశారు. ఆదివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ సమీపంలో దాయం విక్రమ్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, వెంపటి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తన జీవితాంతం సేవలందించిన గొప్ప ప్రజానాయకుడు విక్రమ్ రెడ్డిఅని అన్నారు. గ్రామానికి విక్రం రెడ్డి చేసిన పరిపాలన నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ప్రజా ఉద్యమాలు, కార్మికరైతు హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుని సేవలను స్మరించుకుంటూ విగ్రహం ఏర్పాటు చేయడం గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, విక్రమ్ రెడ్డి సతీమణి మాజీ ఎంపిటిసి దాయం సుజాత, కూతురు దాయం ఝాన్సీ రాజీ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు,మాజీ ఎంపిటీసీ గుండగాని వీరస్వామి,మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య,మాజీ ఉప సర్పంచ్ భాష బోయిన వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదర బోయిన రవి, తప్పట్ల శంకర్,బిఆర్ఎస్ పార్టీ మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు తునికి లక్ష్మ్మ, గాజుల యాదగిరి,దాయం సోమిరెడ్డి, సంజీవరెడ్డి, మూల సుధాకర్ రెడ్డి,పులిగుజ్జ యాకయ్య, సగ్గం నరసయ్య, గుండగాని అంజయ్య,కొండగడుపుల ముత్తయ్య, తప్పట్ల ముత్తయ్య, కొండగడుపుల వీరస్వామి, పుల్లూరు వీరస్వామి,గుండగాని నరసయ్య, తునికి శ్రీను, వివిధ పార్టీల నాయకులు, విక్రమ్ రెడ్డి అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భయం వీడి నిర్భయంగా పరీక్షలు

తుంగతుర్తి . ఫిబ్రవరి 8. ప్రభాతవా

విద్యార్థులు పరీక్షలు వ్రాసే సమయంలో భయం వీడి నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని షెడ్యూల్ కులాల సహాయ సంక్షేమ అధికారి యం తారాబాయి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో డివిజన్ స్థాయి షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేరణ తరగతులలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల ముందు ప్లాన్ ప్రకారం గా చదవాలని ఏ సబ్జెక్టులలో తమకు అర్థం కాని విషయాలను ఉపాధ్యాయుని లేదా తోటి మిత్రులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణతే భవిష్యత్తును నిర్ణయిస్తుందని సూచించారు. ఈ





కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారులు రామానుజాచార్యులు, నాగేందర్, నీలిమ ,గీత ,మమత వెంకటేశ్వర్లు సలీం, రాజు, ఉపాధ్యాయులు అబ్బయ్య, శోభ, శ్రావణ్, రామచంద్రు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో లోనే డబల్ రోడ్డు వేస్తున్నాం.

ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి. . గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో సెంట్రల్ రోడ్డు శంకుస్థాపన చేసి ప్రారంభిస్తామని చెప్పి ప్రారంభించకపోవడంతో పత్రికలలో ఫోజులు తప్ప చేసిందేమీ లేదని కాంగ్రెస్ పాలనలో డబల్ రోడ్డు సెంట్రల్ లైటు ప్రారంభించి సగం పనులు పూర్తయ్యాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అన్నారు ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య సహకారంతో గత 2024 జనవరి లో 175 లక్షల. నిధులతో రోడ్డు పనులు ప్రారంభించి సంఘ పనులు పూర్తి జరిగిందని అన్నారు అదనంగా రోడ్డుకు మరో 80 లక్షలు నిధులు రప్పించడం జరిగిందని ఆయన అన్నారు పత్రికలకే పరిమితమైన నాయకులని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు ముద్దసాని సిద్దులు గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి భాషాబోయిన పాపయ్య, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కే ఉపేందర్ రెడ్డి, మాజీ సింగిల్ బెల్ట్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు పోతగానిమల్లేష్ గౌడ్, మాజీ డైరెక్టర్ నోముల వెంక రెడ్డి ఎద్దు వెంకటేశ్వర్లు దేవాలయ మాజీ చైర్మన్ దొంతర బోయిన భాస్కర్ చిత్తర్ల అనిల్ కే నర్సి రెడ్డి సుంకర నిరంజన్ బి సాయి తదితరులు పాల్గొన్నారు

# యాదగిరిగుట్టలో స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి దంపతులు స్వామివారికి అభిషేకం, ప్రత్యేక సేవల్లో పాల్గొని స్వయంభు దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం వేద ఆశీర్వచన మండపంలో అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వచనం చేశారు. స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేసి



శుభాశీస్సులు అందించారు.జన్మదిన వేడుకల నేపథ్యంలో ఆలయ ప్రాంగణం కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులతో కిటకిటలాడింది. దర్శనానంతరం ఎమ్మెల్యే భక్తులతో మమేకమై పలువురిని పరామర్శించారు. జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం స్వామివారి కృప నిరంతరం ఉండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేకే మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ ధనలక్ష్మి.

ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 8 ప్రభాత వార్త.

. ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో కేకే మల్టీస్పెషల్టి మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ప్రారంభించారు అనంతరం శిబిరంలో సర్పంచ్ ఏర్పాటు చేసిన అన్ని చెకప్ లు చేయించుకున్నారు గుండె జబ్బులు టెస్టులు అన్ని రకాలుగా మండలంలో పేదలు గ్రామస్తులు పాల్గొని చెకప్ చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ కేకే హాస్పిటల్ ఎండి వేణు రెడ్డి వైద్య సిబ్బంది వార్డు మెంబర్లు అఖిలపక్ష పార్టీలు నాయకులు పాల్గొన్నారు



## చౌటుప్పల్ వార్త



# యువత క్రీడల్లో రాణించాలి



బీబీనగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

:యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అన్నారు. మండలంలోని జైనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. యువత మాదకద్రవ్యాల పడకుండా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,జైనపల్లి సర్పంచ్ నకిర్తి హేమలత గణేష్ ముదిరాజ్,ఉపసర్పంచ్ గోలి నరసింహా రెడ్డి, మొరిగాడి చంద్రమోళి గౌడ్,మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి, తంతాలపల్లి అంజయ్య, మన్నె బాలరాజు, బింగి శ్రీనివాస్,అమర్ రెడ్డి,బెజ్జంకి నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం,ఋగ్రి సుదర్శన్,ఆకుల రవిందర్,పంజాల ప్రవీణ్,కాసుల మహేశ్,పిట్టల శ్రీనివాస్ దూదల మధు గౌడ్,మహేష్,హరీష్, రొడ్డ శ్రీను,బాలపోచయ్య,కుమార్, బాలకృష్ణ గౌడ్ నరసింహ్మ,మోతె కుమార్,ఆరుముల్ల రాజు,మైలారం మహేష్, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ .మోయిన్, తుమ్మల నరసింహ్మ రెడ్డి,దేవరుప్పల శ్రీధర్,టౌన్ యూత్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్,పంజాల సదానంద్ గౌడ్,కాసుల సాయి గౌడ్,వేణు గౌడ్,ఎండీ .అస్లమ్,ఎండీ జహంగీర్,పొట్ట శరత్ ఆకుల భరత్,ఉట్కూరి నానీ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో డ్రై డేస్

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు జరగాలనే ఉద్దేశంతో జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మద్యం దుకాణాల మూసివేత (డ్రై డేస్)కు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు.జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు, ఫిబ్రవరి 9 సాయంత్రం 5 గంటల నుంచి ఫిబ్రవరి 11న పోలింగ్ పూర్తయ్యే వరకు భువనగిరి, పోచంపల్లి, చౌటుప్పల్, ఆలేరు, యాదగిరిగుట్ట, మోత్కూరు మున్సిపాలిటీల పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు పూర్తిగా మూసివేయనున్నట్లు వెల్లడించారు.అలాగే ఫిబ్రవరి 13 (ఎన్నికల ఫలితాల రోజు) నాడు కౌంటింగ్ పూర్తయ్యే వరకు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని మద్యం షాపులు, బార్‌లు, రెస్టారెంట్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలను పూర్తిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ డ్రై డేస్ కాలవ్యవధిలో మద్యం విక్రయం, నిల్వ, సరఫరా పూర్తిగా నిషేధించబడుతుందని అధికారులు స్పష్టం చేశారు. జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం. విష్ణుమూర్తి ఆదేశాల ప్రకారం నిబంధనలను అతిక్రమించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వ్యాపారులు, ప్రజలు అధికారులకు సహకరించాలని జిల్లా యంత్రాంగం కోరింది.

# కోట లక్ష్మమ్మ మృతికి సంతాపం తెలిపిన నాయకులు

రామన్నపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు కోట సుధాకర్ తల్లి కోట సోమలక్ష్మమ్మ అనారోగ్య కారణంతో మృతి చెందగా ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణలు సీనియర్ నాయకులు లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరుదున్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి జనుకుల ప్రభాకర్, సాల్వేరు అశోక్, బొడ్డు సాలయ్య, గోదాసు శ్రీమన్నారాయణ, ఆముద, లక్ష్మణ్ మొహమ్మద్ జమీరుద్దీన్ ,బట్ట సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపల్లి లక్ష్మయ్య ను కలిసిన ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు

**ఫిబ్రవరి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆదివారం సీ డి యస్( సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్) వ్యవస్థాపకులు మల్లేపల్లి లక్ష మ్రయ్య ని వారి స్వగృహంలో పివి రమణ (హైకోర్టు అడ్వకేట్ ) ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సిడిఎస్ వ్యవస్థ నిర్మాణం చేసినటువంటి సందర్భంలో వారి యొక్క కృషిని వారి బుద్ధ భవన్ కార్యక్రమాలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. సిడిఎస్ అభ్యున్నతికి పివి రమణ ఆధ్వర్యంలో 25 వేల చెక్కును అందించి వారి సేవలను ఇకముందు ప్రజలకు చేరే విధంగా వారి సేవలు ఉండాలని కోరుతూ వారికి చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి , రాష్ట్ర కార్యదర్శి బట్టు స్వామి , వరంగల్ రీజినల్ నాయకులు ఆర్కే



స్వామి , కొమురయ్య , నరసింహ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిడిఎస్ వ్యవస్థాపకులు మల్లెపల్లి లక్ష మ్రయ్య మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ లతోపాటు అన్ని వర్గాల ప్రజలు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఉన్నటువంటి సిడిఎస్ యొక్క సేవలను పొందాలని సిడిఎస్ యొక్క అభివృద్ధికి ఉపయోగపడాలని అందరినీ కోరడం జరిగింది.

## ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ లో వార్షికోత్సవ సంబరాలు

**హసన్ పర్తి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త.**

హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామ శివారులో గల ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్లో ఎంతో వైభవంగా పాఠశాల వార్షికోత్సవ సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా లైఫ్ కోచ్, ఫ్యామిలీ కౌన్సిలర్ రమా రావి హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. నేటి సామాజిక పరిస్థితులలో పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు సమానమని భావంతో పిల్లల పెంపకం జరగాలని కోరారు. సమయపాలన పాటిస్తూ అన్ని నైపుణ్యాలను నేర్చుకుంటూ సమగ్ర విద్యాభ్యాసన జరిగినప్పుడే సమాజానికి అవసరమయ్యే వ్యక్తి రూపొందుతాడని తెలిపారు. ఈ సి జి ఫౌండర్, సైకాలజిస్ట్ గుడల్లి శివ ప్రసాద్ మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులపై అధికంగా ఉండడం వలన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాడు. విద్యార్థులు సైతం తమ తల్లిదండ్రులు ఎలా కష్టపడుతున్నారో చూస్తూ చదువుకోవాలని సూచించాడు. పాఠశాలలో విద్యతోపాటు ఆటలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాముఖ్యతనివ్వడం ఎంతో అభినందించదగా విషయమని కొనియాడారు. విద్యార్థుల ఉపన్యాసాలతో పాటు వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్స్, పాటలు, డాన్స్, నాటకాలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ చిట్టి రెడ్డి హారిక రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, మధుకర్, సారంగపాణి, జావిద్ ఖాన్, వెంకటేష్, రాజేష్, అశోక్ రెడ్డి, రాహుల్ వర్మ, శ్వేతా రెడ్డి, శ్వేత, రజిత, రాధిక, చంద్రమోహన్, మహేష్, మురళీకృష్ణ లతోపాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమార్కుల చేతిలో బందీగా..పోచమ్మ తల్లి మన్యం భూమి.

**.నడికుడ,ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త )**

:పోచమ్మ తల్లి మన్యం భూమి అక్రమనకు గురయ్యాయనీ రెండు సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తున్న పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు భూమి అక్రమార్కుల చేతిలో బందీగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లా నడికుడ మండలం కంటత్మకూర్ గ్రామంలో శివారులోని సర్వేనెంబర్ 475/11/1 పోచమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం దాత పింగిలి మహేందర్ రెడ్డి ఎకరం భూమి అప్పటి గ్రామ పెద్దలకు చూపించారని గ్రామ వృద్ధులు తెలపడం గమనారం. ఒక ఎకరం భూమికి గాను ఇప్పుడు పోచమ్మ తల్లి గుడి ప్రాంగణ విస్తీర్ణత 7 గుంటలు మాత్రమే ఉందని మిగులు ఉన్న 33 గుంటల పోచమ్మ తల్లి భూమి అన్యకాంతం అయిందని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్



కొంగోటి తిరుపతి ఫిర్యాదు చేయడంతో పోచమ్మ గుడి ప్రాంగణాన్ని పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. సోమవారం ఎమ్మార్వో దృష్టికి పోచమ్మ తల్లి భూమివిషయంతెలియపరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి గుడి నిర్మాణ పనులను పర్యవేక్షి ంచి గ్రామ ప్రజలను గ్రామాన్ని చల్లగా చూడాలని పోచమ్మ తల్లిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఫిబ్రవరి 12 జాతీయ సమ్మెలో ఆర్టీసీ కార్మికులు పాల్గొనాలి

**ఐ ఎన్ టి యు సి, సిఐటియు పిలుపు**

**ఫిబ్రవరి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:కార్మిక హక్కులు నిలబెట్టుకునేందుకు నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆర్టీసీ కార్మికులు పాల్గొనాలని ఐ ఎన్ టి సి అనుబంధ సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు అనుబంధ సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలు లు పిలుపునిచ్చాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడం కోసం జరిగే ఈ సమ్మెలో ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశాయి. ప్రధానంగా కార్మికులకు ఉరితాడుగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం అని ఐ ఎన్ టి యు సి, సి ఐ టి యు నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్మిక వర్గం 1920 నుండి పోరాడి అనేక హక్కులు సాధించుకున్నది, ఈ హక్కులన్నీ సమాన పనికి సమాన వేతనం, గ్రాడ్యుటి చట్టం, వర్క్ మెన్ కాంపెన్సేషన్ ఆక్ట్ చట్టం, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ చట్టం, కనీస వేతన చట్టం, బోనస్ యాక్ట్ చట్టం, కాంట్రాక్టు ఎబాలిష్మెంట్ యాక్టు, పిఎఫ్, ఈఎస్ఐ మొదలగు 44 చట్టాల రూపంలో పొందుపరిచి ఉన్న చట్టాలను ప్రస్తుత కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా చేసి కార్మిక హక్కులనే హరిస్తూ పార్లమెంట్లో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. అంతేకాక 2026 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి నాలుగు కోడ్ లుగా చేసిన చట్టాన్ని అమలు చేయబోతోంది. ఈ చట్టాన్ని తక్షణమే వెనుకకు తీసుకోకపోతే కార్మికులకు, ్ర కార్మిక హక్కులకు ఉరివేసినట్టేనని, కాబట్టి తక్షణమే కార్మిక వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం అని ఐ ఎన్ టి యు సి ఐ టి యు నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్



లు అమల్లోకి వస్తే, లేబర్ డిపార్ట్మెంట్ కు ఎలాంటి అధికారాలు ఉండవు. అసలు ఉనికి ఉండదు. కార్మికుల హక్కుల కోసం ఏర్పాటుచేసిన లేబర్ కోర్టులు అసలు ఉండవు. అన్ని కేసులు ట్రిబినల్స్ కి పోవాల్సిందే, కార్మికులకు అనుకూలంగా ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోదని, కేవలం ఫెసిలిటేటర్ గా ఉంటారని లేబర్ కోడ్ లోనే పేర్కొన్నది. చట్టాల ప్రకారం కోర్టులు తీర్పులు ఇస్తాయి, కాబట్టి కోర్టులో కూడా కార్మికులకు న్యాయం జరగదు. ఇటువంటి కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుకు అప్పజెప్పేందుకు పూనుకున్న కేంద్ర ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ ఈనెల ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా జరిగే అన్ని జాతీయ సంఘాల పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులు, కార్మికులు ముఖ్యంగా ఆర్టీసీ కార్మికులు పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలు తిప్పికొట్టాలని ఆర్టీసీ ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, సిఐటియు అనుబంధ సన్నఘ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు, సిహెచ్ రామచందర్ లు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## నేటి తరానికి ఆదర్శప్రాయురాలు భాష బోయిన కనకమ్మ

**ఫిబ్రవరి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



సమాజంలో అసమానతలు నిర్మూలించబడి దోపిడీ పీడన వివక్షతల నిర్మూలన జరిగి సమ సమాజం ఏర్పడాలని విప్లవోద్యమం కొనసాగుతున్న నేపథ్యంలో భాష బోయిన కనకమ్మ మరణం విప్ల ఉద్యమానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో భాష బోయిన కనకమ్మ భౌతిక కాయంపై ఎర్రగుడ్డ కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో భూమి పంచాలని, కూలి పెంచాలని, ధరలు దించాలని దోపిడీ పీడన వివక్షతల నుండి ప్రజల్ని విముక్తి చేయాలని ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని, కొడుకు బీరప్పతోపాటు తల్లి భాష బోయిన కనకమ్మను తీవ్ర రాజ్య నిర్బంధం ఎదుర్కొన్నటువంటి ధీరురాలు కనుకమ్మ అని తెలిపారు. తండ్రి భాష బోయిన బౌత్ మల్లయ్య కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన కనకవ్వ కొడుకు చేస్తున్న ప్రజాపోరుకు ధైర్యాన్ని తోడునిచ్చిందని, గొర్ల పెంపకంతో కుటుంబాన్ని పోషించుకుంటూ పీడితుల పక్షపాతిగా కొడుకు చేస్తున్న ప్రజా పోరాటాలకు తల్లిగా తండ్రి బౌతు మల్లయ్య అందించిన ఎర్ర జెండాకు అండగా నిలిచిన నిలువెత్తు నిదర్శనం భాష బోయిన కనకమ్మ అని, ఆమె నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం అని కొనియాడారు.. అనంతరం సాగిన అంతిమయాత్రలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సూరారం గ్రామ సర్పంచ్ భాష బోయిన కొమురయ్య, మనుమడు భాష బోయిన సంతోష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష మ్రణ్, నేదునూరి రాజమోళి,జక్కు రాజు గౌడ్, ఊట్కూరి రాములు, ఓదెలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేర్పుల చరణ్,గ్రామస్తులు భాష బోయిన సురేష్, భాష బోయిన కుమార్, భాషబోయిన సాంబరాజు, కనకమ్మ కూతుళ్లు, మనుమలు, మనుమరాల్లు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన సెయింట్ మేరీస్ విద్యార్థులు

**హసన్ పర్తి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త.**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో గల సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఢిల్లీ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ పరీక్షల్లో సత్తా చాటి ఉత్తమ ప్రతిభను కనపరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి పేర్కొన్నాడు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహనను పెంచి, వారిలో ఉన్న ప్రయోగాత్మక విజ్ఞానాన్ని వెలికి తీసే ఉద్దేశంతో నిర్వహించే ఈ ఒలంపియాడ్ పరీక్షలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాలలో విద్యార్థులను ఘనంగా అభినందించాడు. నేటి పోటీ ప్రపంచ యుగంలో ప్రతి విద్యార్థి అనుక్షణం మారుతున్న ప్రపంచకరణాన్ని అర్థం చేసుకొని చదివినప్పుడే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని ఆయన సూచించాడు. పాఠశాల స్థాయిలోనే అన్ని నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత చదువుల వైపు ప్రయాణించాలని విద్యార్థులకు సూచించాడు. ఉపాధ్యాయుల సైతం ఎప్పటికప్పుడు టెక్నాలజీని అందుకునే విధంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించాడు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందిస్తూ ప్రశంసించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ వెలగటి కల్పనా రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, సైన్స్ ఉపాధ్యాయులు తిరుమలేశ్వర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ , లలిత , శిరీష ,జాంగిర్, ప్రియాంక లు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి

**భీమదేవరపల్లి: డిసెంబర్ 25 (ప్రభాతవార్త)**

నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత క్రిస్మస్ పండుగ వేడుకలలో ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు. ముల్కనూర్ లోని పలు చర్చిలలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల గోపి, గుడికందుల బాలరాజు, గద్వాల ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చు ఎంతైనా సరే.. కౌన్సిల్ కుర్చీలే

లక్ష్యం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

**లోపల లెక్కలు.. బయట లొల్లి!**
**రిజర్వేషన్లతో తలకిందులైన రాజకీయ గణితం**
**చైర్మన్ కుర్చీ కోసం రహస్య ఒప్పందాలు**
**పట్టణ గల్లీల్లో పల్లె రాజకీయాలు**
**నేటితో ముగియనున్న ప్రచారం.. ఎల్లుండే ఓటర్ల తీర్పు**

:మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరడంతో పట్టణ రాజకీయాలు తారస్థాయికి చేరాయి. ఖర్చు ఎంతైనా సరే గెలుపే లక్ష   ్యం అన్న నినాదంతో అభ్యర్థులు ప్రచారాన్ని ఉధృతం చేశారు. ప్రచార వ్యయం కోట్లను తాకుతున్నా వెనకడుగు వేయకుండా ప్రధాన పార్టీల అభ్యర్థులు చివరి రోజు వరకు బలప్రదర్శనకు సిద్ధమయ్యారు.ప్రధాన పార్టీలన్నీ విజయమే ధ్యేయంగా లోతైన వ్యూహాలు అమలు చేస్తున్నాయి. ఒకవైపు అభ్యర్థుల విజయానికి బహిరంగంగా మద్దతు ప్రకటిస్తూనే.. మరోవైపు లోపల పొత్తులు.. బయట కత్తులు అన్నట్టుగా అంతర్గత ఒప్పందాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా ఎన్నికల అనంతరం చైర్మన్ పదవులే లక్ష   ్యంగా పలు పార్టీల నేతల మధ్య రహస్య చర్చలు జరుగుతున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ. ఈసారి రిజర్వేషన్లు పలువురు ఆశావాహులకు రాజకీయంగా ఎదురుదెబ్బగా మారాయి. తమకు అనుకూలంగా లేని వార్డుల్లో పోటీ చేయలేక, కొందరు నేతలు ఇతర వార్డుల నుంచి బరిలోకి దిగారు. దీంతో ఆయా వార్డుల్లో స్థానిక నేతల మధ్య అసంతృప్తి, బహిరంగ అసహనం బయటపడుతోంది. కొన్ని చోట్ల రెబెల్ అభ్యర్థులు రంగంలోకి దిగడంతో ప్రధాన పార్టీల లెక్కలు గందరగోళంగా మారాయి.పట్టణ ఎన్నికలైనా గ్రామ రాజకీయాల ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణ గల్లీల్లో పల్లె లీడర్లు తిరుగుతూ వ్యక్తిగత సంబంధాలు, వర్గాల ఆధారంగా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటింటి ప్రచారం, డోర్ టు డోర్ హామీలు, చివరి రోజు నగదు, బహుమతుల పంపిణీపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నేటితో ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో ప్రధాన పార్టీలు చివరి ప్రయత్నాలకు తెరతీశాయి. భారీ ర్యాలీలు, వాహన ప్రచారం, స్టార్ క్యాంపెయినర్ల రాకతో పట్టణాలు రాజకీయ రంగులతో నిండిపోయాయి. ఓటర్లను ఎవరు ఎంతవరకు ప్రభావితం చేయగలిగారన్నది పోలింగ్ రోజున తేలనుంది.



### డబ్బే ప్రధాన ఆయుధం..

.ఈసారి ఎన్నికల్లో డబ్బే ప్రధాన ఆయుధంగా మారింది. ప్రతి వార్డులోనూ అభ్యర్థులు లక్షల నుంచి కోట్ల వరకు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రచార వాహనాలు, ఫ్లెక్సీలు, డిజిటల్ ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, రవాణా సదుపాయాలు!!అన్నింటికీ భారీగా ఖర్చవుతోంది.

### పార్టీలకన్నా వ్యక్తులే ప్రధానంగా మారిన పోటీ..

పార్టీ గుర్తులకన్నా అభ్యర్థుల వ్యక్తిగత బలం, ఆర్థిక సామర్థ్యమే ప్రధానంగా మారింది. ఒకే పార్టీకి చెందిన అభ్యర్థుల మధ్యే తీవ్ర పోటీ నెలకొనడంతో లోపల పొత్తులు – బయట కత్తులు అన్న పరిస్థితి ఉత్పన్నమైంది. పైకి ఐక్యతగా కనిపిస్తున్నా, లోపల మాత్రం కౌంటర్ ప్రచారం, అసంతృప్త వర్గాల చర్చలు బహిర్గతమవుతున్నాయి.

### చైర్మన్ పదవులే అసలు లక్ష   ్యం..

ఎన్నికల ఫలితాల తర్వాత చైర్మన్ పదవులే అసలు లక్ష   ్యంగా రాజకీయ వ్యూహాలు రచించబడుతున్నాయి. ఇప్పటి నుంచే ఎవరు గెలిచినా తమ మద్దతు కావాలంటూ అంతర్గతంగా ఒప్పందాలు జరుగుతున్నట్లు సమాచారం. గెలిచిన కౌన్సిలర్లకు కీలక పదవులు, అభివృద్ధి పనుల హామీలు ఇస్తూ ముందస్తు లెక్కలు వేసుకుంటున్నారు.

### రిజర్వేషన్లు తెచ్చిన అసంతృప్తి.

.రిజర్వేషన్ల కారణంగా పలువురు ఆశావాహులకు టికెట్లు దక్కకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీసింది. కొందరు నాయకులు తమకు అనుకూలం కాని వార్డుల్లో పోటీ చేయడం లేదా ఇతర వార్డుల నుంచి బరిలోకి దిగడం కనిపిస్తోంది. దీనితో స్థానిక అభ్యర్థులు, కార్యకర్తల్లో అసహనం వ్యక్తమవుతోంది

### పట్టణ గల్లీలో పల్లె రాజకీయాలు..

.గ్రామ స్థాయిలో రాజకీయ పట్టు ఉన్న నేతలు పట్టణ గల్లీల్లో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కుటుంబ పరిచయాలు, కుల బంధాలు, వ్యక్తిగత సహాయాల ప్రస్తావనతో ఓటర్లను తమవైపు తిప్పుకునే యత్నం సాగుతోంది.

### చివరి రోజున జోరైన ప్రచారం.

.నేటితో ప్రచారం ముగియనుండటంతో అభ్యర్థులు చివరి రోజు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగారు. డోర్ టు డోర్ ప్రచారం, చిన్న సమావేశాలు, రోడ్ షోలు, ముఖ్య నాయకుల పర్యటనలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

### ఫలితాలపై ఉత్కంఠ..

.ఎవరి లెక్కలు ఎంతవరకు ఫలిస్తాయో, డబ్బు,బలం,వ్యూహాల్లో ఎవరు ముందుంటారో అన్న ఉత్కంఠ పట్టణ ప్రజల్లో నెలకొంది. పోలింగ్ రోజు ఓటరు నిర్ణయమే రాజకీయ భవిష్యత్తును తేల్చనుంది.

# యాదగిరిగుట్ట కొండంత భక్తజనం

## స్వాతి నక్షత్రం, ఆదివారం సెలవుతో ఉవ్వెత్తున పోటెత్తిన భక్తులు



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ   ్మనరసింహస్వామి దేవస్థానం స్వాతి నక్షత్రం సందర్భంగా, అదీ ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో యాదగిరిగుట్టకు తరలివచ్చారు.కొండపై ఆలయ పరిసరాలు, ప్రధాన క్యూలైన్లు, గర్భాలయం, పుష్కరిణి, లడ్డూ కౌంటర్లు, ప్రసాద వితరణ కేంద్రాలు, అలాగే కొండకింద తులసికాటేజీ, బస్టాండ్ పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. ఎక్కడ చూసినా భక్తుల రద్దీ కనిపించింది. కొండపై వసతి గదులు పూర్తిగా నిండిపోవడంతో పలువురు భక్తులు చెట్ల కింద, షెడ్ల వద్ద సేదతీరుతూ దర్శనానికి వేచిచూశారు.స్వామి అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే క్యూలైన్లలో నిలుచున్నారు. సాధారణ దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టగా, ప్రత్యేక దర్శనానికి రెండు గంటల వరకు సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. భారీ రద్దీ కారణంగా ఆలయ అధికారులు క్యూలైన్లను పర్యవేక్షి   స్తూ భక్తులను క్రమబద్ధంగా ముందుకు పంపించారు.ఉదయం నుంచే భక్తులు స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, గర్భాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు అధిక సంఖ్యలో దర్శనానికి రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది.భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా, వైద్య శిబిరాలు, పారిశుధ్య ఏర్పాట్లు చేపట్టారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని పోలీసులు, హోంగార్డులు బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఒక్కరోజులోనే సుమారు 30 వేల మందికి పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా భక్తుల రద్దీ కొనసాగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# భక్తి పారవశ్యంలో గిరి ప్రదక్షిణ

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ   ్మనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా ఆదివారం భక్తులు భక్తి పారవశ్యంలో గిరి ప్రదక్షి   ణ గావించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.ఆలయ వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షి   ణ సుమారు 8 కిలోమీటర్ల మేర సాగింది. యాదగిరి కొండ చుట్టూ పాదయాత్రగా భక్తులు సాగుతూ భజనలు, నామస్మరణ చేస్తూ స్వామివారి లీలలను స్మరిస్తూ ముందుకు కదిలారు. కొండ చుట్టూ ప్రదక్షి   ణ పూర్తిచేసుకున్న అనంతరం మళ్లీ వైకుంఠ ద్వారం ద్వారా కొండపైకి చేరుకొని స్వామివారి దర్శనం చేసుకోవడంతో గిరి ప్రదక్షి   ణ పూర్తవుతుందని భక్తులు తెలిపారు.ఈ గిరి ప్రదక్షి   ణలో సుమారు 3 వేల మందికి పైగా భక్తులు జిల్లాతో పాటు హైదరాబాద్, వరంగల్, నల్గొండ తదితర సుదూర ప్రాంతాల నుంచి వచ్చి పాల్గొన్నారు. గిరి ప్రదక్షి   ణలో పాల్గొన్న పలువురు భక్తులు మాట్లాడుతూ,"యాదగిరిగుట్ట కొండ చుట్టూ ప్రదక్షి   ణ చేయడం వల్ల అరుణాచలంలోని వరాహ నరసింహస్వామి కొండను ప్రదక్షి   ణ చేసినట్లే దివ్యమైన అనుభూతి కలుగుతోంది" అని తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. తాగునీరు, వైద్య శిబిరాలు, భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. గిరి ప్రదక్షి   ణ మార్గమంతా ఆలయ సిబ్బంది పర్యవేక్షణ కొనసాగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవోతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షి   ంచారు. గిరి ప్రదక్షి   ణ విజయవంతంగా పూర్తికావడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.